VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 327, పేజీలు - 08

బుధవారం, మార్చి 13, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- ఆరు గ్యారెంటీల్లో మరికొన్నింటిని అమలు చేయాలని నిర్ణయించిన కేబినెట్
- డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు
- మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం
- ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విచారణ జరిపించాలని నిర్ణయం



**సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మరికొన్ని గ్యారంటీలు అమలు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఏపీలో ఇచ్చినట్లు తెలంగాణలోనూ డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. హౌసింగ్ కార్పొరేషన్ పునరుద్ధరణకు నిర్ణయం తీసుకున్నారు. 16 బీసీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై కసరత్తు చేసినట్లు మంత్రులు పొంగులేటి, శ్రీధర్ రెడ్డి తెలిపారు.**

### 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటుకు నిర్ణయం

1. ముదిరాజ్ కార్పొరేషన్
2. యాదవ కురుమ కార్పొరేషన్
3. మున్నూరుకాపు కార్పొరేషన్
4. పద్మశాలి కార్పొరేషన్
5. పెరిక (పురగిరి క్షత్రియ) కార్పొరేషన్
6. లింగాయత్ కార్పొరేషన్
7. మేరా కార్పొరేషన్
8. గంగపుత్ర కార్పొరేషన్

ఆర్థికంగా వెనుకబడిన తరగతులు

9. ఈబీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు
10. ఆర్య వైశ్య కార్పొరేషన్
11. రెడ్డి కార్పొరేషన్
12. మాదిగ, మాదిగ ఉప కులాల కార్పొరేషన్
13. మాల, మాల ఉప కులాల కార్పొరేషన్

### మూడు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు

- కొమురం భీమ్ ఆదివాసి కార్పోరేషన్
- సంత్ సేవాలాల్ లంబాడి కార్పోరేషన్
- ఏకలవ్య కార్పోరేషన
- మహిళా సాధికారితలో భాగంగా మహిళల కోసం ఔటర్ రింగురోడ్డు చుట్టు మహిళా రైతు బజార్లు ఏర్పాటు (మహిళలే రైతు బజార్లు నిర్వహిస్తారు)

గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు. స్వయం సహాయక సబుగాల ఉత్పత్తుల మార్కెటింగ్ కు ఓ.ఆర్.ఆర్ పరిధిలో 25 ఎకరాల స్థలంలో వసతి (కాంప్లెక్స్ ) ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. వచ్చే ఐదేళ్లలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు 15 అంశాలతో కూడిన మహిళా శక్తి ప్రత్యేక పథకం అమలు చేయాలి. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను మంత్రివర్గం ఆదేశించింది.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయాలు తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్‌లో కీలక విషయాలపై సూదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలు చర్చకు రాగా కీలక నిర్ణయాలు తీసుకుంది మంత్రి వర్గం. అందులో ప్రధానంగా 2008 డీఎస్సీ వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఏపీలో ఇచ్చినట్లు ఉద్యోగాలు ఇవ్వాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో 2008లో డీఎస్సీ క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఎస్జీటీ ఉపాధ్యాయ పోస్టులు రానున్నాయి. అయితే 2008లో 3500 ఎస్జీటీ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వేయగా పరీక్ష రాసి క్వాలిఫై అయ్యారు. అయితే ఆ నియమాకాలు చేపట్టకపోవటంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. కాగా ఆ అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇవ్వటంతో 14 ఏళ్ల తర్వాత వారి నియామకాలు జరగనున్నాయి. మరోవైపు 16 బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుకు కూడా మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను మరోసారి రాజ్‌భవన్‌కు పంపించాలని తీర్మాణం చేసింది మంత్రి వర్గం.లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంత్రి వర్గం భేటీ కావటం సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల వేళ రేవంత్ సర్కార్ ఎలాంటి నిర్ణయాలు

6లో ▶

## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

- 43 మందితో లిస్ట్ విడుదల
- బరిలో మాజీ సీఎంల కుమారులు

6లో ▶



## కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

- వైమానిక దళంలో 2016లో చేరిన తేజస్ జెట్
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన యుద్ధ విమానం
- రాజస్థాన్‌లోని జైసల్మేర్ వద్ద ప్రమాదం

6లో ▶



## మత్స్యకారుల ఖాతాల్లో రూ.161.86 కోట్లు జమ

- ఏపీలోని మత్స్యకారులకు గుడ్ న్యూస్ - అకౌంట్లోకి నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- బటన్ నొక్కి నిధులు జమ చేసిన సీఎం జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అంబేద్కర్ కోనసీమ , కాకినాడ జిల్లాలలో ఓఎన్‌జీసీ పైపులైన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం విడుదల చేసింది. ఉపాధి కోల్పోయిన 23,459 కుటుంబాలకు ఐదో విడత సాయాన్ని సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి నెలకు రూ.11,500 చొప్పున 6నెలలకు గానూ రూ.69,000 జమ చేశారు. మొత్తం రూ.161.86 కోట్లను క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. దీనితో కలిపి ఇప్పటివరకూ ఐదు విడతల్లో రూ.647.44 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం జగన్ "దేవుని దయవలన కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 23,459 మంది మత్స్యకార కుటుంబాలకు మంచి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఓఎన్జీసీ కూడా మంచి మనసుతో

6లో ▶

## సీఎం మాట్లాడాల్సిన భాషేనా అది.?

- కరీంనగర్ కదనభేరి సభలో కేసీఆర్

- తెలంగాణ ప్రజలు మోసపోయిన్రు
- సీఎం మాటలు మనకు గౌరవమా?
- రేవంత్ రెడ్డి తిట్లపై కేసీఆర్ స్పందన
- తనదైన స్టైల్‌లో ఘాటు కౌంటర్



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని 33 జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ఒక్క నవోదయ విద్యా సంస్థ కూడా ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. దేశంలోని ఒక్కో జిల్లా ఒక నవోదయ ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వ చట్టం అని కేసీఆర్ గుర్తు చేశారు. తమకు కూడా నవోదయ విద్యాలయాలు ఇవ్వాలని వంద యాభై ఉత్తరాలు మోదీకి రాశానని అయినా ఒక్క నవోదయ కూడా కేంద్రం ఇవ్వలేదని కేసీఆర్ ఆరోపించారు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు కూడా కరీంనగర్ లో వేయొద్దని కేసీఆర్ పిలుపు ఇచ్చారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు పెడితే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కరీంగనర్ లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కదనభేరి భారీ బహిరంగ సభకు కేసీఆర్ హాజరై మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు చేశారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఇక్కడ ఏం చేశారని ప్రశ్నించారు. రూ.5 పని కూడా చేయలేదని

6లో ▶

## జగన్ మీద పోటీ చేసి ఓడిపోవడం నాకు ఇష్టం

- పవన్ కల్యాణ్ షాకింగ్ కామెంట్స్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, భీమవరం మాజీ శాసన సభ్యుడు పులపర్తి రామాంజనేయులు అలియాస్ అంజిబాబు జనసేనలో చేరారు. పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొన్నారు. 2009లో భీమవరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014లో అదే భీమవరం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. 2019లో భీమవరంలో ఓడిపోయారు. ఇప్పుడు మళ్లీ పార్టీ ఫిరాయించారాయన. జనసేన తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు పులపర్తి అంజిబాబు. వచ్చేది టీడీపీ- జనసేన- బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. తనను పార్టీలో చేర్చుకున్నంత మాత్రాన భీమవరం టికెట్ తనకు ఇచ్చినట్లు కాదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ భీమవరం నుంచే అసెంబ్లీకి పోటీ చేస్తారని తేల్చి చెప్పారు.అనంతరం పవన్ కల్యాణ్

6లో ▶

## హైదరాబాద్ రోడ్లపైకి 22 ఎలక్ట్రిక్ బస్సులు

- ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రయత్నిస్తోంది. రోడ్డు ట్రాన్స్ పోర్టు సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల

6లో ▶

## ఆ మూడు పార్టీలు ఒక్కటే

- భాగ్యలక్ష్మి అమ్మవారికి అమిత్ షా ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాల మయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ ఒక్కటేనని, ఆ మూడు వారసత్వ పార్టీలేనని అన్నారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీజేపీ బూత్స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిగా చేద్దామని, 400 ఎంపీ సీట్లను ఆయనకు కానుకగా ఇద్దామని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడికెళ్లినా, మోడీ నామస్మరణే మార్మోగుతుందని అమిత్ షా వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు బీజేపీ 12కు తగ్గకుండా ఎంపీ సీట్లు ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడలేదని సీఎం రేవంత్ నిరూపించగలరా? అని ఆయన సవాల్ విసిరారు. మజ్లిస్

6లో ▶

## కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేస్తాం

- 'మహిళా శక్తి' సభలో సీఎం రేవంత్ రెడ్డి

- ప్రభుత్వాన్ని కూలగొడతానని ఎందుకు అంటున్నారని నిలదీత
- ప్రభుత్వాన్ని పడగొడతామనే నేతలను చీపుర్లతో కొట్టి పంపించాలని మహిళలకు పిలుపు
- మహిళా సంఘాల్లోని సభ్యులను కోటీశ్వరులను చేసే బాధ్యత తమదేనని హామీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళా సంఘాల్లో సభ్యులను కోటీశ్వరులను చేసే బాధ్యత తమదే అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో స్వశక్తి మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. సదస్సు ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు

6లో ▶

## మరోసారి తీర్మానం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ రెడ్డి సర్కార్ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంపై చర్చించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమీర్ అలీఖాన్‌ల పేర్లనే కేబినెట్ మరోసారి తీర్మానించింది. హైకోర్టు ఆదేశాలతో ఈ రెండు పేర్లను మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపించాలని మంత్రి వర్గం నిర్ణయించింది. అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీల

6లో ▶

# ఉమెన్ సేఫ్టీ కోసం టీ-సేఫ్ యాప్

## - ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహిళలకు 24 గంటల పాటు భద్రత కల్పించడానికి ఏపీ ప్రభుత్వం గతంలో దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అధికారిక లెక్కల ప్రకారం ఏపీలో నాలుగున్నర లక్షల మందికి పైగా యూజర్లు తమ స్మార్ట్ ఫోన్లల్లో ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్నారు. ఒంటరిగా ఉన్నప్పుడు, ప్రయాణ సమయాల్లో ఏవైనా అనుకోని సంఘటనలు సంభవించితే పోలీసుల సహాయాన్ని తీసుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. తాము ఉన్న ప్రదేశానికి సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు ఎస్ఓఎస్ మెసేజీ వెళ్తుంది. సహాయం కోరిన వారు ఎక్కడ ఉన్నారనేదీ పోలీసులకు ఈ యాప్ ద్వారా సులువుగా తెలిసిపోతుంది.

ఎస్ఓఎస్ సందేశాన్ని పంపించిన అతి కొద్ది నిమిషాల్లోనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా ఈ యాప్‌ను డిజైన్ చేశారు. చాలా సందర్భాల్లో ఈ యాప్ మహిళలకు భద్రత కల్పించింది కూడా. దీనిపై పలు కథనాలు సైతం మీడియాలో వచ్చిన విషయం తెలిసిందే. ఇలాంటి యాప్‌ను తెలంగాణ ప్రభుత్వం రూపొందించింది. దీనికి టీ- సేఫ్ అని పేరు పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం ఈ యాప్‌ను



ఆవిష్కరించారు. దీనిపై ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించడానికి వీలుగా మహిళా పోలీసు భద్రతా విభాగం రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు.

మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల భద్రత, ప్రయాణ సమయంలో వారిని పర్యవేక్షించడానికి వీలుగా టీ- సేఫ్ యాప్‌ను రూపొందించినట్లు మంత్రులు తెలిపారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో తక్షణ సహాయాన్ని అందించడానికి, లైవ్ లొకేషన్ షేర్ చేయడానికి, ప్రయాణమార్గం నావిగేట్ చేయడానికి, ఆకస్మిక మార్పులు జరిగినప్పుడు పసిగట్టి పోలీసులు అప్రమత్తం కావడానికి వీలైన అనేక ప్రత్యేక ఫీచర్లను టీ-సేఫ్ యాప్‌లో ఉన్నట్లు చెప్పారు.

# 'జగన్ అనే నేను' పేరుతో కౌంట్ డౌన్ క్లాక్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తి కావస్తోంది. మరోసారి ఎన్నికలకు వెళ్లి గతంలో గెలిచిన 151 సీట్ల కంటే ఎక్కువ సీట్లు గెలవాలనే పట్టుదలతో అధికార పార్టీ ఉంది. సీఎం జగన్ అయితే వైనాట్ 175 అంటూ వైసీపీ శ్రేణుల్ని ఉత్సాహపరుస్తున్నారు. ఇదే క్రమంలో పార్టీ నేతలు, శ్రేణుల్లో మరోసారి అధికారంలోకి వస్తామన్న ధీమా కలిగించేలా వైసీపీ మరో కొత్త ఆలోచన చేసింది. మరో 73 రోజుల్లో తిరిగి అధికారం చేపడతామని అందరికీ గుర్తు చేసేలా ఇది ఉంది. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మంత్రి జోగి రమేష్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు "జగన్ అనే నేను" పేరుతో ఏర్పాటు చేసిన కౌంట్‌డౌన్ క్లాక్ బోర్డును ఆవిష్కరించారు. ఇందులో మంగళవారం నుంచి సరిగ్గా 73 రోజుల్లో వైసీపీ మరోసారి అధికారం చేపడుతుందని, సీఎం జగన్ జగన్ అనే నేను అంటూ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారనే ఆలోచనకు గుర్తుగా ఈ క్లాక్ ను ఆవిష్కరించింది.




గత ఎన్నికల సమయంలో బైబై బాబూ అంటూ ఇదే తరహాలో కౌంట్ డౌన్ క్లాక్స్ ను వైసీపీ ప్రారంభించింది. వైసీపీ శ్రేణుల్లో చంద్రబాబు పాలన ముగిసిపోతోందని, వైసీపీ పాలన వస్తోందని గుర్తుచేసేలా అప్పట్లో ఈ కౌంట్ డౌన్ క్లాక్స్ ప్రారంభించారు. ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మొదలుపెట్టి ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైసీపీ ఆఫీసుల్లో వీటిని పెట్టారు. ఇప్పుడు కూడా మరోసారి జగన్ అనే నేను పేరుతో ఏర్పాటు చేసిన క్లాక్ ను అన్ని వైసీపీ ఆఫీసుల్లోనూ ఉంచబోతున్నట్లు తెలుస్తోంది.

## మెరుగు శ్రీనివాస్ ని సన్మానించిన నరసయ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తీ అధ్యక్షుడిగా ఆరోసారి ఎన్నికైన మెరుగు శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు. తెలంగాణ జన సమితి గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షుడు జి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు సేవ చేస్తే సరైన గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందనడానికి మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆరోసారి ఎన్నిక కావడమే నిదర్శనం అని అన్నారు. బస్తీ వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పలు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవలందిస్తున్న మెరుగు శ్రీనివాస్ యాదవ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర కార్యదర్శి పున్ రెడ్డి జయపాల్ రెడ్డి, నాయకులు పులిపాటి సుధాకర్, వెంకటయ్య, సంపత్ కుమార్, కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీతాభత్యాల విడుదలకు సహకరించండి



కోఠి (ప్రశ్న న్యూస్) తెలంగాణా వైద్య, ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్.ఎచ్.యం) ఆధీనంలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని ఎన్.ఎచ్.యం ఉద్యోగుల పెడరేషన్ తరపున సోమవారం నాడు ఎన్.ఎచ్.యం యండిని కలిసి వినతి అందచేసారు. ఈ నేపద్యంలో పెడరేషన్ అధ్యక్షులు శ్రవన్ కుమార్ మాట్లాడుతు ఎంతో శ్రమకు ఓర్చుకొని రోగులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, 2021 సం.లో ఇచ్చిన పీఅర్సీకి సంబందించిన ఏడు నెలలు ఏరియర్స్ నేటికి ఇవ్వాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే జీఓ నంబర్ 510 అమలు చెయ్యాలని డిమాండ్ చేసారు. న్యాయపరంగా ఎన్.ఎచ్.యం ఉద్యోగులకు రావల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో ఫెడరేషన్ నాయకులు మల్లయ్య, రహీం, తిరుపతిరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు. వారం వ్యవదిలో ఒక నెల జీతాలు విడుదలకు అవకాశం ఉందని మిగతా రెండు నెలల జీతాల విడుదలకు నెల లేదా ఆపైన సమయం పట్టవచ్చని తెలిపారు. అనంతరం టీబీ జాయింట్ డైరెక్టర్ రాజేషం ను కలిసి మూడు నెలల జీతాలు అలస్యం అవుతున్నందుకు గాను ఎన్టీసిపి ఉద్యోగులకు పీఓల్ /ఎప్టీఎల్ ఇతరత్రా బకాయిల విడుదలకుకై కమీషనర్ తో చర్చించి నిధులు విడుదల చెయ్యాల్సిందిగా కోరటం జరిగిందని తెలిపారు

# మాదాపూర్ లో నకిలీ పోలీస్ అరెస్ట్

## - క్రైం డిటెక్టివ్ పేరిట బెదిరిస్తూ భారీగా వసూళ్లు




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) పోలీసును అని నమ్మిస్తూ బ్యూటీ పార్లర్ లు, మసాజ్ సెంటర్ల యజమానులు వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. గుడి మల్కాపూర్ కు చెందిన మరికొండ సాయికిరణ్ తేజ కొరియోగ్రాఫర్‌గా పనిచేసేవాడు. అయితే జల్సాలకు అలవాటు పడిన అతను దాంతో వచ్చే ఆదాయం సరిపోక దొడ్డిదారిన డబ్బులు సంపాదించాలని అనుకున్నాడు. ఇందుకోసం ఏకంగా పోలీసు అవతారం ఎత్తాడు. గత కొన్ని రోజులుగా బ్యూటీ పార్లర్‌ల యజమానులకు క్రైం ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ నకిలీ గుర్తింపు కార్డ్ చూపించి బెదిరిస్తూ వేల రూపాయలు వసూలు చేస్తునట్టు మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులకు సమాచారం అందింది. సాయికిరణ్ గతరాత్రి రాయదుర్గం ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్‌లోని 5వ ఫ్లోర్‌లో స్టార్ వెల్నెస్ అండ్ ఫ్యామిలీ సెలూన్ యజమానిని బెదిరించి రూ.10 వేలు తీసుకుని బయటకు వస్తున్న నకిలీ పోలీస్ సాయికిరణ్‌ను ఎస్ఓటీ టీమ్ అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచరణ కోసం రాయదుర్గం పోలీస్‌లకు అప్పగించారు. నకిలీ పోలీసు నుండి రూ.10 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్, హెూండా యూనికాన్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా అన్నదాన కార్యక్రమం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు మద్దూరి నాగలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శ్రీధర్ నాయకత్వంలో హాఫిజ్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ కాలనీలో బలహీనర్గాలకు, కార్మిక కర్షక పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని అటువంటి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన హాఫిజ్ పేట్ డివిజన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన పార్టీ డివిజన్ కో ఆర్డినేటర్లు, మహిళలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేటాయించిన సీఎంకి కృతజ్ఞతలు : కార్పొరేటర్



చర్లపల్లి(ప్రశ్నన్యూస్) చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆమె నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసి కన్నతల్లి ప్రేమ చూపిస్తున్నాడని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యావాదాలు తెలిపారు. చర్లపల్లి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులతో చర్లపల్లి డివిజన్ లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా తదితర అభివృద్ధి పనులకోసం ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని దీని ద్వారా కోట్లాది మంది మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు. 5 లక్షలున్న ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 99 రోజుల్లోనే పేదల పక్షపాతి అని నిరూపించుకుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయడానికి కంకణం కట్టుకున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ ప్రతీ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తురన్నారు. కానీ బీఆర్ఎస్, విపక్షాలు మాత్రం అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాత్రింబవళ్ళు కష్టపడి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సీత రామ్ రెడ్డి, బాల్ రెడ్డి ,గడ్డం యాదగిరి, కె వి ఎల్ ఎన్ రావు, ప్రభు గౌడ్, సత్తి రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాజు గౌడ్, భాను, మచ్చ శ్రీకాంత్ గౌడ్ 2 వ డివిజన్ అధ్యక్షులు కొత్త అంజి రెడ్డి నాయకులు రాఘవ రెడ్డి శ్రీనివాస్ గుప్త నాగరాజు గుప్తా హౌసింగ్ బోర్డు డివిజన్ అధ్యక్షులు పోలిపాక అంజయ్య గారు మాజీ కౌన్సిలర్ జలగం వెంకటేష్ గారు మల్లాపూర్ డివిజన్ నాయకులు బెల్లం శ్రీనివాస్ నెమలి అనిల్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముర్మురు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది



వాజేడు (ప్రశ్న న్యూస్ ) వాజేడు మండలం మురుమూరు గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా యువత ఎవరు గాంజా గుడుంబా వంటి నిషేధిత మత్తుపదార్థాలకు అలవాటు పడి వాటికి బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూసించి, అట్టి నిషేధిత మత్తు పదార్థాలకు సంబందించిన చట్టాలను వివరించి అవగాహన కల్పించడం జరిగింది బాల్యవివాహాలు చిన్నవయసులో ప్రేమ పేరుతో బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకుండా పొక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది యువత ఎప్పుడు చెడు అలవాట్లకు దూరంగా ఉండి వారి చదువులకు ఉద్యోగాలు సంపాదించుకోవడానికి ఎటువంటి సహాయం కావాలన్న పోలీస్ శాఖ తరుపున మేము ముందు ఉండి సహాయం చేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయడం జరిగింది. గంజాయి గుడుంబా బెల్లం మరియు పటిక వంటి వాటిని సరఫరా చేయడం లాంటివి చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటాము. అలాగే గ్రామస్థుల అందరికి కూడా ప్రభుత్వ నిషేధిత విప్లవ సంఘాలకు పార్టీ లకు సహకరించ వద్దని వాటికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరించిన లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగి నట్లైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరములు గోప్యంగా ఉంచుతామని తెలియజేయడం జరిగింది.

# పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయి

## - చిల్డ్రన్స్ పార్క్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆరంభ టౌన్షిప్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు.. పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అలాగే టౌన్షిప్ వాసులకు యోగా నిర్వహించేందుకు ఈ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర రాథోడ్, మధుసూదన్ రెడ్డి, బిక్షపతి, రెహనా బేగం, రాజేష్, దాసరి సరిత, గోపాల్ యాదవ్, రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నాగరాజ, కుటుంబరావు, అరుణ, చూడామని, హాసిని, రామారావు, నయిముద్దీన్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే




'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హీరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?



జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా





హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హీరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకాముురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ



ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

# రెండు రోజుల్లో రైతులకు సాగునీరు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**జనగామ** పాలకుర్తి లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పు ఎవరుచేసినా పాలకుర్తి రైతులు నన్ను క్షమించాలి. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రెండు రోజుల్లోగా రైతులకు నీరు అందుతుంది. సొమ్ము ఒక్కరిదీ సోకు ఒక్కరిదీ అన్నట్టు ఉంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిస్థితి. నీళ్లు వస్తున్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి రైతులను రెచ్చ గొడుతున్నారు. మూడుసార్లు పాలకుర్తిని పాలించి రిజ్వాయర్ లు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని ఆమె అన్నారు.

# కరువుపై మంత్రులు సమీక్షలుచేయాలి

**సూర్యాపేట** కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయన్నారు మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి. రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడితే.. ఇంతవరకు సమీక్ష చేసే సోయి ముఖ్యమంత్రి, మంత్రులకు లేకపోయిందన్నారు.

రైతాంగాన్ని గాలి వదిలేసి.. నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాల్లో వ్యాపారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి.. ఢిల్లీకి డబ్బు మూటలు మోస్తున్నారంటూ ఆయన మనీడిపడ్డారు. తక్షణమే రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి.. ఆయా జిల్లాల్లో మంత్రులు కరువు మీద సమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మనకి అసెంబ్లీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం కర్ణాటక నుంచి వచ్చిన ఉప.ముఖ్యమంత్రి, మంత్రులుతో మాట్లాడి.. ఆల్మట్టి నుంచి పది టీఎంసీలు నీరు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించడం లేదని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# చల్లా వంశీ చంద్ రెడ్డికి పాలమూరు నిరుద్యోగ ఫోరం మద్దతు

**హైదరాబాద్** మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీ చంద్ రెడ్డికి పాలమూరు నిరుద్యోగ ఫోరం తరపున పూర్తి మద్దతు ఉంటుందని పాలమూరు నిరుద్యోగ ఫోరం నాయకులు తెలిపారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఫోరం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చెందిన నిరుద్యోగ యువకుల భవిష్యత్ కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో యువకుల కోసం పోరాడిన నాయకుడు వంశీచాంద్ రెడ్డికి మద్దతు తెలపడం అంటే మమ్మల్ని మేము బలపరుచుకున్నట్టే అని తెలిపారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విద్యార్థి యువత అభ్యున్నతి కోసం వంశీచంద్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలన్నా పార్లమెంట్ లో మన గొంతు వినబడాలన్న వంశీ చంద్ రెడ్డి తోనే సాధ్యమన్నారు.

# తహసిల్దార్ ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**కమాన్ పూర్** కమాన్ పూర్ తహసిల్దార్ ఆరిపోద్దీన్ ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తహసిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇటీవలే బదిలీపై వచ్చిన ఆరిపోద్దిన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అలాగే పౌర హక్కుల దినం కార్యక్రమానికి ప్రతి అధికారి వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు అంబటి కనకయ్య పొన్నగంటి రాజన్నరసు దాసరి రామస్వామి పొన్నగంటి రవి కార్యదర్శులు దాసరి రామచందర్ గుడిసెల స్వామి ప్రచార కార్యదర్శి మట్ట శంకర్ (చిన్న రాయుడు )మట్ట నరసయ్య తాతలు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు ఆదేశాలతో సాగునీరు విడుదల

**- కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు**

**కమాన్ పూర్** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో ఎస్సారెస్పీ అధికారులు సాగునీరు విడుదల చేయడం జరిగిందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మంగళవారం జూలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున కమాన్ పూర్ మండల రైతులు శ్రీధర్ బాబుకు సాగునీటి కొరకు రైతులను కలవడం జరిగింది.

దీంతో శ్రీధర్ బాబు వెంటనే జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపి వెంటనే సాగునీరు విడుదల చేసి రైతులకు అందేలా చూడాలని శ్రీధర్ బాబు కలెక్టర్ ను ఆదేశించారు. 500 క్యూసెక్కుల సాగునీటిని అదనంగా విడిపించి డి 83 నుండి వచ్చిన ఎల్ 31 ద్వారా కమాన్ పూర్ మండలం తో పాటు పలు గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని కోరారు.సాగునీరు విడుదల చేయడంతో రైతుల పక్షాన వైనాల రాజు మంత్రి శ్రీధర్ బాబుకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యానికి అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని అందులో భాగంగా భద్రాద్రి రాముడు సన్నిధిలో ఇందిరమ్మండ్ల గృహ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని రాజు అన్నారు ఇప్పటికే ఆరోగ్యశ్రీ 10 లక్షలు ఉచిత ఆర్టీసీ ప్రయాణం 500 కే గ్యాస్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని నిరూపిస్తుందని స్పష్టం చేశారు.

# ల్యాండ్ లెవలింగ్ పనిని పరిశీలన

**- ఎంపిడిఓ ఆంజనేయులు**



**నాగర్ కర్నూల్** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో బాగంగా మంగళవారం లింగాల మండల పరిధిలోని లింగాల గ్రామం వద్ద ల్యాండ్ లెవలింగ్ పనిని ఎంపిడిఓ ఆంజనేయులు సందర్శించాము. జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో పాల్గొనాలని కోరారు. గ్రమలలో ప్రతి రోజు హాజరైన కూలీల వివరాలు రోజు వారి కంప్యూటర్ లో నమోదు చేయాలనీ కోరారు. అదేవిదంగా కూలీలు సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎం పి ఓ కర్ణ నాయక్. ఏ పి ఓ ఇమామ్ అలీ. ఈ సి శ్రీనివాస్, టీ ఏ శివకుమార్.తదితరులు పాల్గొన్నారు

# శ్రవణ్ కుమార్ కు 'జ్యోతిష వాస్తు బ్రహ్మ ' పురస్కారం

**నెక్కొండ :** నెక్కొండకు చెందిన వేద పండితుడు, జ్యోతిష పరిశీలకులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ జ్యోతిష వాస్తు బ్రహ్మ బిరుదు అందుకున్నారు. హైదరాబాద్ లోని లలిత కళాక్షేత్రం, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఎన్ ఎస్ లైవ్ ఆస్ట్రో, ఆర్యన్ ఆస్ట్రాలజికల్ రిసర్చ్ సెంటర్ అనే అంతర్జాతీయ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సెమినార్ లో జ్యోతిష,వాస్తు పండితులకు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. సంస్థ అధినేత డాక్టర్ నరసింహస్వామి చేతుల మీదుగా శ్రవణ్ కుమార్ కు జ్యోతిష వాస్తు బ్రహ్మ బిరుదును, జ్యోతిష భాస్కర పరిహార అవార్డు తో సత్కరించారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి అదనపు బాధ్యతలతో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రవణ్ కుమార్ తెలంగాణ వినియోగదారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, వరంగల్ జిల్లా ఉమ్మడి అధ్యక్షులుగా, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా, సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా కోకన్వీనర్ గా, ఎంసీఐసీ అధ్యక్షులుగా, టి యు టి ఎఫ్ రాష్ట్ర బాధ్యులుగా, బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పలు బాధ్యతలు నిర్వర్తిస్తూనే నెక్కొండ ప్రాంతంలో జ్యోతిష శాస్త్ర పండితులుగా సుపరిచితులు. ధార్మిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న శ్రావణ్ కుమార్ కాకతీయ, ఉస్మానియా, మధురై కామరాజ్ , తెలుగు విశ్వవిద్యాలయాల నుండి ఎమ్మెస్సీ మ్యాథ్స్ , ఎంఏ సోషియాలజీ,ఎంఏ ఆస్ట్రాలజీ ఎంఏ తెలుగు,బీఎడ్ పూర్తి చేశారు. ప్రస్తుతం అప్పలరావుపేట హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ గా, ఎఫ్ఏసి హెచ్ఎం గా పనిచేస్తున్నారు. శ్రవణ్ కుమార్ 2006-08 విద్యా సంవత్సరంలో తెలుగు యూనివర్సిటీలో ఎం ఏ ఆస్ట్రాలజీ పూర్తి చేశారు. వివాహ సమయం- జ్యోతిష ప్రభావం అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసానికి గుర్తింపు పొందారు.అలాగే పలు పత్రికలలో వ్యాసకర్తగా కూడా సమకాలీన అంశాలపై వ్యాసాలు రాస్తున్నారు. గత 16 సంవత్సరాలుగా జ్యోతిష్య,వాస్తు శాస్త్రానికి ఆయన అందిస్తున్న సేవలకుగాను 'జ్యోతిష వాస్తు బ్రహ్మ 'గా ప్రకటించి సన్మానించారు. ఈ సందర్భంగా మంగళవారం పలు ఆధ్యాత్మిక ,ధార్మిక,బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు,మిత్రులు, వివిధ రాజకీయ,ఉపాధ్యాయ ప్రజా సంఘాల బాధ్యులు శ్రావణ్ కుమార్ ను అభినందించారు.

# మహిళా ప్రతిభతోనే దేశం ముందడుగు

**- వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు 'రామ్‌కీ ఎంపవరింగ్ ఉమెన్స్ అవార్డులు'**

**పరవాడ** అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటిలో ఉన్న విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ వారు విభిన్న రంగాల్లో విశేష ప్రతిభను ప్రదర్శిస్తూ మహిళలు తమ ఉనికిని నిరూపించుకుంటున్నారని విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ ఎం.డి. డాక్టర్ పి.లాల్‌కృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, సోమవారం ఫార్మాసిటీ హబ్‌లోని సమావేశ మందిరంలోవివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు 'రామ్‌కీ ఎంపవరింగ్ ఉమెన్స్ అవార్డులు' అందజేశారు. మహిళాశక్తితోనే దేశం ముందడుగు వేస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన రామ్‌కీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎమ్వీ రామిరెడ్డి మాట్లాడుతూ మహిళను మించిన ప్రేరణశక్తి మరోటి లేదన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కళావతి హాస్పటల్ ఎం.డి. కళావతి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యసంబంధ విషయాల్లో మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు.

పురుషుల సహకారం కూడా స్త్రీ మరింత పురోగమిస్తుందన్నారు. విశ్వనాథ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యాభివృద్ధితోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న గౌతమి (వ్యవసాయ శాఖ), ఎం.దుర్గామణి (ఆరోగ్యం), బి.అనూష (మత్స్యశాఖ), మేరీ సువార్త (శిశు సంక్షేమం), వెన్నెల శశికళ (ఆదర్శ రైతు), బి.శ్రీదేవి (పోలీస్), రాజేశ్వరి (ఆశ కార్యకర్త), కె.సరస్వతి (స్వచ్ఛందసేవ), పెబ్బిలి హైమవతి (రచయిత్రి), వై.భాను (పర్యావరణం), ఎ.వి.సునీత (బాలికా సంక్షేమం), సుజాత (సాంఘిక సంక్షేమం)లతోపాటు విశేష ప్రతిభ కనబరచిన 11 మంది రామ్‌కీ సంస్థ ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఫార్మాసిటీ ప్రతినిధులు ఎర్రయ్య, గిరిధర్, రామ్‌కీ ఫౌండేషన్ ప్రతినిధులు కె.శ్రీకాంత్, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డులు అందుకోవటం తమ జీవితంలో మరపురాని అనుభూతి అని సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఓటు వజ్రాయుదంలాంటిది

**తాడేపల్లిగూడెం** ఓటు వజ్రయదంలాంటిదని ఏపీ నిట్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ జీవి వీరేష్ కుమార్ తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ (ఏపీ నిట్ )లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సోమవారం సాయంత్రం ఆయన ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైనదని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటేనని తెలిపారు. 18 సంవత్సరాలునిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు., ప్రతి పౌరుడు ఓటుహక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుకి నోటు తీసుకోకుండా సమాజానికి మేలు చేసే నాయకులను ఎన్నుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఓటు హక్కుపై తల్లిదండ్రులతోపాటు చుట్టుపక్కల వారిని కూడా చైతన్యపరచాలని వివరించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# బద్వేల్‌లో తెలుగుదేశం పార్టీ ప్రజా ఆశీర్వాద యాత్ర

**- సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం**

**- ప్రజా ఆశీర్వాద యాత్రలో తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి, పార్టీ ఇంచార్జి బొజ్జ**

**బద్వేలు** బద్వేలు నియోజకవర్గం, బద్వేలు మునిసిపాలిటీ పరిధిలోని రాధా కృష్ణ ఫంక్షన్ హాల్, కొండా రెడ్డి నగర్, నౌషాద్ హాల్ సర్కిల్, సరస్వతి స్కూల్ లైన్, నాగభూషణం లైన్, కొలిమి లైన్, లాయర్ ప్రసాద్ లైన్, ఆంజనేయ స్వామి పంక్తి, ఆంజనేయ స్వామి సర్కిల్, శేఖర్ హాల్ వెనుక లైన్, కోదండ రామ్ రైస్ మిల్లు లైన్, ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోశన్న గారిని సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి .ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రితేష్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న గార్ల తో గ్రామ ప్రజలు వారి ఇబ్బందులను, సమస్యలను, ( రోడ్లు, డ్రైనేజీ సమస్యలు) విన్నవించుకోగా ×అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన యువనేత రితేష్ రెడ్డి, అభ్యర్థి బొజ్జా రోశన్న .ప్రచారంలో బద్వేల్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి తెలుగుదేశం నాయకులు గురు రాజా విజయకుమార్ బార్ సంగం అధ్యక్షుడు పి వి ఎన్ ప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి కొలవాలి వేణుగోపాల్ గంటా వెంకట యాదవ్ పలువురు నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళా దినోత్సవం ముగింపు

**తాడేపల్లిగూడెం** స్థానిక పెద తాడేపల్లి శ్రీ గాయత్రి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో మహిళా దినోత్సవనీ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పుల్లాభొట్ల లక్ష్మీ సరోజ ను సత్కరించారు.కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షులు పుల్లభొట్ల వెంకట సూర్యనారాయణ మూర్తి కోశాధికారి ప్రవా శ్రీనివాస్ కార్యనిర్వాహక కార్యదర్శి గరికిపాటి బాపయ్య శర్మ,కలిగొట్ల శ్రీనివాస్,తల్లాప్రగడ నరసింహారావు, యద్దనపూడి సుబ్బారావు,కొలచన ఆత్మారామ్ మహిళా విభాగం కో ఆర్డినెటర్ కొలచన లక్ష్మీ,కొలచనమహతి,లలిత,గరికపాటి సూర్యకుమారి,యద్దనపూడి అనసీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సంస్కృతంలో చిన్నారులు పాడిన గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం ఆటపాటల్లో గెలుపొందిన మహిళల కు బహుమతి ప్రధానం చేశారు.

# రైల్వే అధికారుల నిర్లక్ష్యంతో ఇద్దరు రైల్వే ప్రైవేట్ కార్మికులు దుర్మరణం

**- మరొకరికి తీవ్ర గాయాలు**

**- సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఆర్పిఎఫ్ డి ఎస్ సి మురలీకృష్ణ**

**తుగ్గలి** గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలోనే మద్దికేర - తుగ్గలి రైల్వే స్టేషన్ ల మధ్య రైల్వే లైనుకు మరమ్మత్తులు చేస్తున్న ఇద్దరు ప్రైవేట్ రైల్వే కార్మికులను గుంతకల్ నుండి డోన్ కు వెళుతున్న డెమో రైలు (07288) ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు.మరో ప్రైవేటు కార్మికుడు తీవ్ర గాయాలకు గురై కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మండలంలోని రాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల కిష్టన్న (64),ఏకాశి ఓబులేష్ (42),కొప్పు కాశి లతోపాటు మరి కొంతమంది ప్రైవేట్ కార్మికులు మద్దికేర ? తుగ్గలి రైల్వే ట్రాక్ కు మరమ్మతుల పనులు చేస్తూ ఉన్నారు.ఆ సమయంలో తుగ్గలి నుండి మద్దికేర కు గూడ్స్ ఒక రైల్వే లైన్ పై వెళ్తుంది, అదే సమయంలో మరో లైన్ పై మద్దికేర నుండి తుగ్గలి కు డెమో రైలు వస్తుంది.ఆ సమయంలో రైల్వే లైన్ కు మరమ్మతులు చేస్తున్న ప్రైవేట్ కార్మికులను రైలు తగలడంతో గుజ్జల కిష్టన్న, ఏకాశి ఓబులేసు లు అక్కడికక్కడే మృతిచెందగా,కొప్పు కాశి తీవ్ర గాయాలు గురయ్యారు.ప్రైవేట్ కార్మికులు రైల్వే ట్రాక్ పై మరమ్మతులు చేస్తున్న సమయంలో అక్కడ విధులు నిర్వహించే రైల్వే ఉద్యోగులు లేకపోవడం వల్లే ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు.

రైల్వే పనులను పరిశీలిస్తూ కార్మికులకు తగు జాగ్రత్తలను చెప్పవలసిన రైల్వే అధికారులు ఆ ప్రాంతంలో లేకపోవడం వల్ల పనులు చేసే కార్మికులు కొందరు రైలు శబ్దాన్ని గ్రహించలేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.మృతి చెందిన గుజ్జుల కిష్టన్నకు ఇటీవల భార్య చనిపోవడం జరిగింది. కుమారుడు ఓబులేసు,కుమార్తె సువర్ణ లు ఉన్నారు.అలాగే మృతుడు ఏకాశి ఓబులేష్ కు భార్య లక్ష్మీదేవి,కుమార్తెలు షేకమ్మ,రాణమ్మ కుమారుడు నరసింహ లు ఉన్నారు.మృతి చెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ 30 లక్షలు చొప్పున రైల్వే అధికారులు నష్ట పరిహారం చెల్లించాలని,అలాగే బాధ్యులైన రైల్వే అధికారులపై,పనులను నిర్వహించే రైల్వే కాంట్రాక్టర్ పై హత్యాయత్నం కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు కోరుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న రాంపల్లి వైఎస్ఆర్సీపీ నాయకులు నాగభూషణ్ రెడ్డి,టిడిపి నాయకులు తిరుపాల్ నాయుడు సంఘటన స్థలానికి చేరుకుని మృత్యువుల బంధువులను ఓదార్చారు.అలాగే రైల్వే శాఖకు సంబంధించిన సిఆర్పిఎఫ్ డీఎస్సి మురళీ కృష్ణ,సిఐ,ఎస్ఐ లు సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదం పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు :** జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా బార్ అసోసియేషన్ సభ్యులు సహాయ సహకారాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఈ నెల 14వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్నాథగట్టు ప్రాంతంలో ఉన్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచ్చేయనున్నారన్నారు.. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉన్న ట్రిబ్యునల్స్, జ్యూడిషియల్ అధికారుల వివరాలను బార్ అసోసియేషన్ సభ్యులను జేసీ అడిగి తెలుసుకొన్నారు. వారికి జిల్లా యంత్రాంగం నుంచి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చే న్యాయవాదులు తప్పనిసరిగా స్టైస్ కోట్ వేసుకొని రావాలన్నారు. అదే విధంగా న్యాయ విద్యార్థులు వైట్ యూనిఫాంలో వచ్చేలా చూడాలని బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. లా నేస్తం లబ్ధిదారులు హాజరయ్యేందుకు వారి జాబితాను కూడా సేకరించాలని జాయింట్ కలెక్టర్ డిఆర్ఓను సూచించారు. కర్నూలు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు సంబంధించి ఎంత మంది శంకుస్థాపన కార్యక్రమానికి వస్తారు అనేది ఈ రోజు సాయంత్రం లోపు వివరాలను మున్సిపల్ కమిషనర్ కు, డిఆర్ఓకు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ బార్ అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు.×మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు కార్యక్రమానికి వచ్చే న్యాయవాదుల కోసం ఉ.8.గం.లకు ఎస్టీబిసి కళాశాల మైదానంలో బస్సు ఏర్పాటు చేయడంతో పాటు, ఆదోని, ఎమ్మిగనూరు నుంచి బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.×సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, డిటిసి శ్రీధర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆర్.ఆనందరావు, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగభూషణ నాయుడు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ లక్ష్మణ్, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో సీఎం పర్యటనను విజయవంతం చేయండి...

**కొలిమిగుండ్ల :** బనగానపల్లె పట్టణంలో ఈనెల 14న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 22 కోట్లతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడానికి వస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతులపాపిరెడ్డి కలిసి మంగళవారం నాడు కార్యకర్తలు పిలుపునిచ్చారు. అనంతరం వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా ఆడిటోరియంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రగుడి కంబగిరి స్వామి, మొలక రాజారెడ్డి, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బి. మహేశ్వర్ రెడ్డి, డి. దస్తగిరి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎం. వి. కొండారెడ్డి, కుమార్, కృష్ణయ్య, కొండయ్య గౌడ్, కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, సోమశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, నరసింహులు, బీగాల వెంకటసుబ్బయ్య, జగన్, గిరి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

**కామారెడ్డి** కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి పై అవిశ్వాస తీర్మానాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవిపై అవిశ్వాసం పెడుతున్నట్లు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం 27 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో అవిశ్వాస తీర్మానాన్ని కలెక్టర్ కి అందజేసినట్లు వారు తెలిపారు. మిగతా కౌన్సిలర్లు చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు.తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ హాయంలో కామారెడ్డి మున్సిపల్ అభివృద్ధి జరుగాలేదని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం పేడుతున్నట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ప్రత్యేక బస్సులో క్యాంప్ కి తరలివెళ్ళారు.

# జీరో బిల్లుల కోసం బారులు తీరిన లబ్ధిదారులు

**- మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని వినతి**

**భైంసా** రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే లబ్ధిదారులు అందరికీ మార్చి నెల నుంచే జీరో బిల్లు వస్తుందని ప్రకటించినా.. చాలా మందికి పాత పద్ధతిలోనే కరెంటు బిల్లు వచ్చింది. దీంతో మంగళవారం భైంసా మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం వద్ద లబ్ధిదారులు తమ వివరాలను నమోదు చేయించేందుకు బారులు తీరారు.

ప్రజాపాలనలో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న కొందరికే జీరో బిల్లులు వస్తుండగా ఈ విషయమై విద్యుత్తు శాఖ సిబ్బందిని అడిగితే ఎంపీడీవో కార్యాలయంలో వివరాలను సరి చేసుకోవచ్చని జవాబు ఇచ్చారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కొందరి లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్లో లేకపోవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.

లబ్ధిదారులకు ప్రజాపాలన దరఖాస్తులు జీరో బిల్లు తదితర విషయాలపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు నాన ఇబ్బందులు పడుతున్నామన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో భైంసా ఎంపీడీవో కార్యాలయంలో జీరో బిల్లు దరఖాస్తు కోసం ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. మరో రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు అధికారులను కోరారు.

# కలెక్టర్ కార్యాలయలంలో మహిళా దినోత్సవం

**నిర్మల్** అంతర్జాతీయ మహిళా వారోత్సవాల లో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు మహిళా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్థానిక మహిళలు విద్యార్థినిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి నేటి సమాజంలో మహిళ స్థానం గురించి మాట్లాడారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా పాత్ర గురించి తెలియజేశారు. మహిళ సాధికారత కోసం మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను చేపడుతున్నాయని, నూతన ప్రభుత్వం సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలకే సిలిండర్ వంటి పథకాలతో మహిళలకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు..

# టీటీడీలో నర్సింగ్ ఉద్యోగాల భర్తీ

**తిరుమల** సుదూరప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు 479 మంది నర్సు ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి.దీనిపై పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు.

టీటీడీ పరిధిలోని పాఠశాల, కళాశాలల్లో ఎలాంటి సిఫార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న అన్ని దేవస్థానాల అభివృద్ధికి పై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. టీటీడీ ఐటీ సేవల కోసం టెక్ రీప్లేస్మెంట్ నిర్మహణకై 12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన

# కలెక్టర్, ఎస్పీ

**పెనమలూరు** గంగూరులోని దనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు అలాగే స్ట్రాంగ్ రూమ్ సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజాబాబు ఎస్పీ అద్నాన్ నయూమ్ అస్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వేర్ హౌస్ నుంచి ఈ కళాశాలకు ఈవీఎం మెషిన్లు రావడం జరుగుతుంది అని అందుకోసం స్ట్రాంగ్ రూమ్ భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది అని తెలిపారు.

# ప్రధాని ఏపీ పర్యటన ఖరారు

**అమరావతి** ఈ నెల 17న మోదీ ఏపీ రాష్ట్ర పర్యటనని పిఎంవో ఖరారు చేసింది. ఈమేరకు చంద్రబాబుకు సమాచారం అందింది. చిలకలూరిపేటలో తలపెట్టిన ఉమ్మడి సభకు ప్రధాని హాజరు కానున్నారు. ఈనెల 17న సాయంత్రం 5 గంటలకు సభకు హాజరు అవుతారు. సభ ద్వారా మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒకే వేదిక పైకి రానున్నారు. బహిరంగ సభ నిర్వహణపై ఇప్పటికే ఉమ్మడిగా కమిటీలు ఏర్పాటు చేసారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తొలి సభపై లోకేశ్ నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు. - చంద్రబాబు నివాసంలో లోకేశ్ నిర్వహిస్తున్న సమీక్షకు కమిటీ సభ్యులు హాజరయ్యారు. సభ నిర్వహణ ఏర్పాట్లపై లోకేశ్ నేతృత్వంలో పర్యవేక్షణ వుంటుంది.

# టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

**హైదరాబాద్** ముషీరాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాజ్య సభ సభ్యుడు కే.లక్ష్మణ్ మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచి రక్షించుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని పార్లమెంట్ సభ్యులు కె లక్ష్మణ్ వెల్లడించారు. ముషీరాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. లక్ష్మణ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ పిలుపు మేరకు బడులు, ఆరోగ్య కేంద్రాలను సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి జరుగుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు బి మన బడి పేరుతో ఎన్నో కోట్ల రూపాయలు దోచుకుంది. గత ప్రభుత్వనీ మాదిరిగానే నేటి ప్రభుత్వం కూడా అలాగే పయనిస్తుంది. డీఎస్సీ విద్యార్థులకు టీచర్ పోస్టులను భర్తీ. చేసి విద్యార్థులకు మెరుగైన విద్యానందించాలని అయన అన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మ దహనం

**హైదరాబాద్** కేరళకు చెందిన రెండవ సంవత్సరం వెటర్నరీ సైన్స్ విద్యార్థి సిద్ధార్థన్ను ఎస్ఎఫ్ఐ గూండాలు దారుణంగా కొట్టి చంపడం శోచనీయమని ఏబీవీపీ నేత జీవన్ అన్నారు. పశువైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులుగ్ర్భ్బాంతికి గురిచేయడమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భద్రత గురించి తీవ్ర ఆందోళనలో విద్యార్థులు వున్నారని అన్నారు. . సిద్ధార్థన్ను దారుణంగా హత్య చేసిన ఎస్ఎఫ్ఐ గూండాలను కఠినంగా శిక్షించి సిద్ధార్థ కు న్యాయం చేయాలిని అయన డిమాండ్ చేసారు

## ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత



**జయశంకర్ భూపాలపల్లి :** ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ, మండలం పండవులగుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంభించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని మన వారసత్వ సంపదను, ఇతర వనరులను కాపాడడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పనిచేస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందుగానే 174 సంవత్సరాల క్రితం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందన్నారు. పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పాండవుల గుట్ట లాంటి ప్రాంతాలలో జియో హెరిటేజ్ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని, వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించు కుంటున్నామని కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గూర్చి తెలిపేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోవు రోజుల్లో సైంటిస్టులుగా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షిణ దృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తు పూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు,
ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడులో బిఎస్ఎఫ్ జవాన్లతో కలిసి కవాతు



**పాములపాడు** ప్రజలు ఎటువంటి గొడవలకు పాల్పడకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించిన సిఐలు, ఎస్ఐలు. పాములపాడు:-మండల కేంద్రమైన పాములపాడు లో బిఎస్ఎఫ్ జవాన్లతో కలిసి ఆత్మకూరు రూలర్ సిఐ నాగభూషణం, ఆత్మకూరు టౌన్ సిఐ లక్ష్మీనారాయణ, పాములపాడు ఎస్సై జి.అశోక్, కొత్తపల్లి ఎస్సై హరిప్రసాద్, వెలుగోడు ఎస్సై భూపాలుడు ల ఆధ్వర్యంలో ఇద్దరు బిఎస్ఎఫ్ ఎస్ఐలు, 30 మంది బిఎస్ఎఫ్ కానిస్టేబుళ్లు, పదిమంది సర్కిల్ సివిల్ పోలీస్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ నుండి ఎస్సీ కాలనీ చివరి వరకు కవాతు నిర్వహించి, బస్టాండ్ సర్కిల్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పాములపాడు ఎస్సై జి.అశోక్, సిఐలు నాగభూషణం, లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎలక్షన్ లలో పట్టణాలలో కానీ, గ్రామాలలో కానీ ఎవరైనా, ఎటువంటి గొడవలకు పాల్పడకుండా, వివాదాలకు తావు ఇవ్వకుండా, స్వేచ్ఛాయిత వాతావరణంలో ప్రజలందరూ ఎక్కువ శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో కూడా కుల. మతాలను, వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టరాదని, మద్యం పబ్లిక్ ప్లేస్ లలో త్రాగరాదని, ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత ఎక్కడ కూడా నలుగురి కంటే ఎక్కువ మంది ప్రజలు గుంపులుగా ఉండరాదని, ఎవరైనా కూడా చట్టా వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టారని హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడడమే ఈ కవాతు ముఖ్య ఉద్దేశం అన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడానికి, రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా, ప్రశాంత వాతావరణ కల్పించడమే మా పోలీసుల ముఖ్య ధ్యేయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఎన్నికల్లోచంద్రబాబుకు పట్టం కట్టండి

**- డా. మాచాని సోమనాథ్**



**ఎమ్మిగనూరు** ఈ ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు పట్టం కట్టి ఆదరించి "రాక్షస పాలన" ను అంతమొందించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ×డాక్టర్ మాచాని సోమనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో 2 వ వార్డు,తేరు బజార్, సందుగుడి, గంగమ్మ బావి,మల్లారి వీధులలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీపై ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేనేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చేనేతల కోసం దేశంలోనే మొదటిసారిగా నారా చంద్రబాబు నాయుడు తన హాయంలో ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ సిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. వెంకటగిరిలో.. రూ.300 కోట్లతో సిల్క్ పరిశ్రమను ఏర్పాటు చేసి, త్రిఫ్ట్ హాబిట్ 8 శాతమును 16 శాతం కు పెంచి నైపుణ్య, శిక్షణ, మార్కెట్ కు అనుగుణంగా ఉత్పత్తుల సాధనకు రూ.10 కోట్లతో.. శిక్షణ ఇచ్చారన్నారు. చేనేతలకు పావలా వడ్డీ రుణాలతో పాటు సబ్సిడీలతో 12 పథకాలు అమలు చేసి ఒక్కో కుటుంబానికి ఏటా రూ.50 వేలు లబ్ధి చేకూర్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. నూలు, రంగులు, రసాయనాలపై ఉన్న సబ్సిడీని 10 శాతం నుండి 40 శాతమునకు పెంచి చేనేతలకు చంద్రన్న ఎంతో మేలు చేశాడని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో చేనేతలు అధికంగా ఉన్నారని గమనించిన చంద్రబాబు నాయుడు చేనేతలను ఆదుకునేందుకు బనవాసి గ్రామంలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు 91.31 ఎకరముల భూమిని కేటాయిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జీవోను రద్దు చేసి చేనేతలకు అన్యాయం చేశారని ఆవేదన చెందారు. జగన్ ఐదేళ్ల పాలనలో.. 20% మందికే నేతన్న నేస్తం అందిందని దుయ్య పడ్డారు. చేనేతలు మరోసారి మోసపోకుండా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, కే.యం.డి అబ్దుల్ జబ్బర్, రోజా ఆర్ట్స్ ఉసేని, చేనేత విభాగం నాయకులు ధణ, కామర్తి గంగాధర్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కంపాడు చిన్న రంగన్న, వన్నెల మోష, ఆఫ్గన్ వలి భాష,6 వ వార్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికరతపై ఇంతగా దృష్టి పెట్టి సాధించిన ఏకైక నేత మన జగనన్న

**- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి బుట్టా రేణుక**

**ఎమ్మిగనూరు** విడత వై యస్ ఆర్ చేయూత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక 4275 మంది అక్కచెల్లెమ్మలకు 8.02 కోట్ల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ 45 నుంచి 60 ఏళ్ల వయసు గల మహిళలకు సరైన ఆర్థిక చేయూతనిస్తే, వారి కుటుంబం, తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని గట్టిగా నమ్మి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని అక్కచెల్లెమ్మల కోసం 'వైయస్ఆర్ చేయూత' పథకాన్ని ప్రవేశపెట్టి,ఏటా ?18,750 ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు మన జగనన్నగారు. రాష్ట్రంలోని మహిళలను తన సొంత అక్కచెల్లమలుగా భావించి,అందరిలో వారి గౌరవాన్ని పెంచేలా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారికి తోడుగా ఉండేందుకు వారికి ఆర్థికంగా సాయం చేసారు మన జగనన్న.. డ్వాక్రా రుణ మాఫీ చేసి, జగనన్న చేయూత, జగనన్న చేదోడు.. ఇలాంటి పథకాలతో మహిళలకు డబ్బుని అందించి ఆ డబ్బుతో వారి కాళ్లపై వాళ్లు నిలబడేందుకు సాయం చేస్తున్న జగనన్న తన అక్కచెల్లెమల కలలను నెరవేర్చుతున్నారు..అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపుతూ..మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ గారి పాలన సాగుతోంది. అక్కచెల్లెమ్మలు వివిధ జీవనోపాధులు ఏర్పాటుచేసుకుని తమ కాళ్లపై తాము నిలబడ్డారు అని అన్నారు ఈ కార్యక్రమం నాయకులు, మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి , బుట్టా శివనీలకంఠ ఎంపీపీ కేశన్న ,మండల కన్వీనర్, ఏఊా కన్వీనర్, పొదుపు మహిళ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాలకోసం పొత్తులు పెట్టుకుంటున్న విపక్షాలు

**శ్రీకాకుళం** తాను మంచిచేశానని భావిస్తేనే ఓటు వేయాలని ప్రజల్ని కోరే నేత ఈ ప్రపంచంలో సిఎం వైఎస్ జగన్ ఒక్కరు మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళంలోని వైసిపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగతమహానేత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ స్వార్థరాజకీయాలకోసం పొత్తులు పెట్టుకున్న విపక్షాలు ఇప్పటికీ ఎక్కడ ఎవరిని పోటీకి దింపాలో కూడా తేల్చుకోలేకపోతుండడం వారి బలహీనతకు సంకేతంగా తెలుస్తోందని అన్నారు. సిఎం వైఎస్ జగన్ బలం, బలగం ఈ రాష్ట్ర ప్రజలేనన్న వాస్తవాన్ని విపక్షాలకు ఇప్పటికే అర్థమై ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో ఈ రాష్ట్ర ప్రజలకు కుటుంబాలవారీగా ఎవరికి ఎంత సంక్షేమం అందిందో సీఎం జగన్ లేఖలతో స్పష్టం చేస్తున్నారని, అలా చెప్పగలిగే ధైర్యం, దమ్మూ ఈ రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పాలించిన చంద్రబాబుకు ఉందా అని సవాల్ చేశారు. కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్పై కక్షతో, ఎలాగైనా అధికారంలోకి రావాలనే దాహంతో చంద్రబాబు బీజేపీతో పొత్తుకు కాళ్లావేళ్లాపడ్డారన్నారు. చంద్రబాబు చాలా నిస్సహాయమైన పరిస్థితిలో ఉన్నారు. ఈ నిస్సహాయత నుంచి చేయూత కోసం బీజేపీ పంచన చేరారని ఎద్దేవా చేశారు.

# జగన్ రెండవసారి సీఎం కావాలి

**తిరుమల** రాబోయే ఎన్నికల్లో రెండవ సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయం సాధించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా తెలిపారు.
ఈరోజు ఉదయం తిరుమల శ్రీవారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా దర్శించి మొక్కులు తీర్చుకున్నారు... ఆలయం వద్ద ఆమెకు అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రతిపక్షాల సోషల్ మీడియా ట్రోలింగ్స్ తో గీతాంజలి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు... జగనన్నతో పోటీ చేసే దమ్ము ధైర్యం లేకనే, టిడిపి, జనసేన, పొత్తులు కుదుర్చుకున్నాయని విమర్శించారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు...

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి కోడికత్తి శీను

**కొనసీమ** 2024 ఎన్నికల్లో పోటీ చేస్తానని అప్పటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై కోడి కత్తితో దాడి చేసిన నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావు చెప్పారు. తనను ఎన్నికల బరిలోకి రావాల్సిందిగా కొన్ని రాజకీయ పార్టీలు ఆహ్వానించాయని త్వరలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని కోడి కత్తి శ్రీను వెల్లడించారు. అమలాపురం అసెంబ్లీ మరియు పార్లమెంటు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కూడా బరిలో దిగుతానని ఆయన చెప్పారు. జైల్లో డిగ్రీ పూర్తి చేయడంతో పాటు ఐదు వేల పుస్తకాల వరకు చదివానని సమాజంలో పేదలకు న్యాయం జరగడం లేదని దానికోసమే చట్టసభకు వెళ్లాలని ఆలోచన కలిగిందన్నారు

# రాజోలులో గెలిచే అభ్యర్దికి టికెట్ ఇవ్వాలి

మల్కిపురం సెంటర్లో వైఎస్సార్సీపీ 14 వ ఆవిర్భావ దినోత్సవ సభలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేసారు.రాజోలు వైసీపీ సీటు విషయంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పునరాలోచించాలి. రాజోలు నియోజకవర్గంలో ఖచ్చితమైన సర్వే నిర్వహించి టిక్కెట్ కేటాయించాలని అన్నారు. రాజోలు నియోజకవర్గంలో రెండు సార్లు ఓడిపోయి కార్యకర్తలు మనోవేదనతో వున్నారు. గెలిచే అభ్యర్థికి టికెట్ కేటాయించాలని ఎమ్మెల్యే రాపాక సంచలన వ్యాఖ్యలు చేసారు. తన జీవిత కాలంలో ఎన్నో పోరాటాలు చేశానని సీటు విషయంలో ఇక పోరాటం చేసే ఓపిక నాకు లేదంటూ తన మనోగతాన్ని చెప్పానే.

# బీజేపీ ఖాతాలోకి పి గన్నవరం అసెంబ్లీ

**పి.గన్నవరం** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం అసెంబ్లీ సీటు భారతీయ జనతా పార్టీ ఖాతాలోకి వెళు తున్నట్లు సమాచారం. తొలుత పి గన్నవరం ఎమ్మెల్యే సీటును టీడీపీకి కేటాయిస్తూ ఆ పార్టీ తరపున మహాసేన రాజేష్ ను అభ్యర్థిగా ప్రకటించారు. దాంతో తెర వెనుక రాజకీయాల కారణంగా రాజేష్ అభ్యర్థిత్వంపై వ్యతిరేక పవనాలు వీచాయి. చేసేదేమీ లేక పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు రాజేష్ స్వయంగా ప్రకటించాడు. దాంతో పి గన్నవరం ఖాళీ అయ్యింది. ఖాళీ అయిన పి గన్నవరం సీటును జనసేనకు కేటాయించి అమలాపురం హెడ్ క్వార్టర్ అమలాపురాన్ని టీడీపీకి ఖరారు చేయాలంటూ చంద్రబాబుపై ఒత్తిడి తెస్తున్నారు. ఇంతలో టీడీపీ, జనసేన కూటమి సరసన బీజేపీ పార్టీ కూడా చేరింది. కోనసీమలో తన పట్టు సాధించాలన్న ముందు చూపుతో పి గన్నవరం అసెంబ్లీ సీటుపై బీజేపీ కన్నేసింది. పి గన్నవరం ఎమ్మెల్యే సీటును బీజేపీ పార్టీకి కేటాయించాలంటూ పట్టుబడుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీ ఖాతాలోకి పి గన్నవరం సీటు వెళ్లేటట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా ఆ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ బరిలో దిగేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

## సాయి ప్రియ నగర్ బాధితులను ఆదుకోవాలి

**హైదరాబాద్** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సాయి ప్రియ నగర్ బాధితులు పత్రిక సమావేశం నిర్వహించారు. సుమారు 30 ఏళ్ల క్రితం రూపాయి రూపాయి కూడబెట్టుకొని కొనుగోలు చేసిన తమ ప్లాట్లను తమవి కావని గెంటేసే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపాలిటీ మేడిపల్లి మండలం పర్వతాపూర్ విలేజ్ లో సాయి ప్రియ నగర్ బాధితుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చిన నేతలు ఇప్పుడు ముఖం చాటేయటం ఏంటని ప్రశ్నించారు. పెద్దలు చేసిన పాపాలకు పేదలు బలి కావాలా అంటూ నిలదీశారు. తమకు న్యాయం చేయండి లేకపోతే మీ చేతులతోనే ఉరివేసి హత్య చేయండి అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి మా మొర ఆలకించండి లేనియెడల మమ్మల్ని ఉరి తీయండి అంటూ వేడుకున్నారు. ప్రజా ప్రభుత్వం అని గెలిపించుకుంటే పేద ప్రజలను నట్టేట ముంచుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పరిష్కారం కానీ ప్రజా దర్బార్ ఎందుకని ప్రశ్నించారు. అది ప్రజాదర్బార్ కాదు దృతరాష్ట్ర దర్బార్ అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు.

# నటి పెళ్లి చేసుకుని మోసం చేసింది

**విశాఖపట్నం** ప్రముఖ టీవీ సీరియల్ నటి అడ్డాల ఐశ్వర్య తనను పెళ్లి చేసుకుని మోసం చేసిందని భర్త పిన్నింటి శ్యామ్ కుమార్ మీడియా ముందుకు వచ్చారు. వివా హం తర్వాత 25 లక్షలు కాజేసి విడా కులు కోరుతూ తనను తన తల్లిదండ్రు లను మానసిక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మరో వ్యక్తితో కలిసి తనపై కేసు లు పెట్టి బెదిరింపులకు పాల్పడుతుం దని.. తనకు న్యాయం చేయాలని కోరారు.గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన ఐశ్వర్యతో తనకు వివాహమైందని.. ఆ తర్వాత ఇద్దరం కలిసి హైదరాబాద్కు వెళ్లగా ఆమె నిజస్వరూపం తెలిసిందని శ్యామ్కుమార్ చెబుతున్నాడు.

దురల వాట్లకు తోడు రియల్టర్ కరణం రమేష్ బాబుతో వివాహేతర సంబంధం పెట్టు కుని తనను వేధింపులకు గురిచేస్తోం దని ఆరోపించాడు.పెళ్లయిన నెల రోజు లకే ఐశ్వర్య అఫైర్ గురించి తనకు తెలిసి నిలదీస్తే తనపైనే ఎదురుదాడి చేసిందని వాపోయాడు. విడాకులు ఇవ్వకపోతే అక్రమ కేసులు పెడతామ ని వేధింపులకు గురిచేస్తోందని.. ఓ సారి తనపై భౌతిక దాడికి కూడా పాల్ప డిందని శ్యామ్కుమార్ చెబుతున్నా డు. ఐశ్వర్య తల్లిదండ్రులు కూడా ఆమెకే వంతపాడుతూ తన కుటుం బాన్ని వేధిస్తున్నారని మీడియాకు వెల్లడించాడు. ఈ క్రమంలోనే రమేష్ బాబు, ఐశ్వర్యతో తాను మాట్లాడిన ఆడియో కాల్స్ బయటపెట్టాడు.

# ఎనీ టైం అందుబాటులో వుంటా

**పెనమలూరు** ఫోన్ లిఫ్ట్ చేయలేదని ప్రచారం చేస్తున్న వ్యక్తులకు జోగి రమేష్ కౌంటర్ ఇచ్చారు. నిద్రపోయే టైంలో తప్ప ఇప్పుడైనా అందుబాటులో ఉంటా. ఫోన్ లిఫ్ట్ చేస్తా సమాధానం చెప్తా. పనికట్టుకుని. రాస్తున్నారని అన్నారు. ఎల్లో మీడియా లాగా ముద్ర వేసుకోవద్దని సూచించారు. ప్రజల కోసం పెనమలూరు వచ్చా ప్రజల గుండెల్లో ఉంటా. ఎప్పుడు ఏ అవసరమైన చేతనైన సాయం చేస్తా. ఏ విధమైన సమస్య ఉన్న ఎనీ టైం ఫోన్ చేయండని అన్నారు...

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

తీసుకోనుందన్న ఆసక్తి నెలకొంది. ఇప్పటికే సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న రేవంత్ రెడ్డి మరిన్ని ఇంట్రెస్టింగ్ నిర్ణయాలతో ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేబినెట్‌లో కొత్తగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీపై అంశంపై చర్చించినట్టు సమాచారం.ఇక ఆరు గ్యారెంటీల్లో భాగంగా వరుసగా పథకాలు అమలు చేస్తున్న రేవంత్ సర్కార్ మహిళలకు 2500 పథకం, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇవ్వటం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలపై కూడా కేబినెట్ చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే బహిరంగ సభలో ఈ మూడు పథకాలపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేయనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగుల సమస్యలపై కూడా కేబినెట్‌లో చర్చించినట్టు సమాచారం. నాలుగు డీఏలకు గానూ రెండు డీఏలు విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలపై కూడా మంత్రి వర్గం చర్చించినట్టు తెలుస్తోంది. ఇక ధరణి కమిటీ ఇచ్చిన నివేదికలపై కూడా కేబినెట్‌లో చర్చకు రాగా దీనిపై సిట్ విచారణ జరిపించాలా అన్నది కూడా చర్చించారు. ఇక లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో తమ ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలన్న అంశంపై కూడా మంత్రి వర్గం చర్చించింది.ఇందిరమ్మ ఇళ్ల పథకంపై త్వరలోనే జీవో ఇస్తామని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తెలిపారు. పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు. మొదటి విడతగా 4 లక్షల 56 వేల ఇళ్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిపారు. రైతు బంధు 84 శాతం మందికి ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్ గఢ్ రాష్ట్రంతో చేసిన విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విచారణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి అధ్యక్షతన విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై విచారణ చేపడతామని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సైతం కేబినెట్ చర్చించింది. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు, నాణ్యతపై రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో విచారణకు కేబినెట్ నిర్ణయించింది. విచారణ చేపట్టి చంద్రఘోష్ కమిటీ 100 రోజుల్లో నివేదిక ఇవ్వాలని గడువు ఇచ్చారు. మరో రెండు రోజుల్లో 93 శాతం రైతులకు రైతు బంధు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కాకముందే పార్టీలు ప్రచారం, అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి జాబితాలు విడుదల చేస్తున్నాయి. ఇటీవలె 39 మంది పేర్లతో ఫస్ట్ లిస్ట్‌ను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ తాజాగా 43 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఇందులో ముగ్గురు మాజీ సీఎంల కుమారులు ఉన్నారు. అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, దమన్‌దీవ్ పరిధిలోని పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తాజాగా ప్రకటించారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్.. ఛింద్వాడా లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాత్ కుమారుడు వైభవ్ గెహ్లాత్‌ను జాలోర్ స్థానం నుంచి లోక్‌సభ బరిలోకి నిలిచారు. అస్సాం మాజీ సీఎం తరుణ్ గొగొయ్ తనయుడు గౌరవ్ గొగొయ్ జోర్హాట్ నుంచి పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. గతంలో కలియాబోర్ స్థానం నుంచి గౌరవ్ గొగొయ్ పోటీ చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 43 మందిలో 10 మంది జనరల్ కేటగిరీకి చెందినవారు ఉన్నారు. మరో 13 మంది ఓబీసీలు, 10 మంది ఎస్సీలు, 9 మంది ఎస్టీలు, ఒకరు ముస్లిం మైనారిటీకి చెందినవారు ఉన్నారని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. అస్సాం నుంచి 12 మంది, గుజరాత్ నుంచి ఏడుగురు, మధ్యప్రదేశ్ నుంచి 10 మంది, రాజస్థాన్ నుంచి 10 మంది, ఉత్తరాఖండ్ నుంచి ముగ్గురు, డామన్ అండ్ దయ్యూ నుంచి ఒకరు కాంగ్రెస్ పార్టీ రెండో జాబితాలో పేర్లు దక్కించుకున్నారు.

## కుప్పకూలిన 'తేజస్' యుద్ధ విమానం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత వైమానిక దళానికి చెందిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో మంగళవారం మధ్యాహ్నం కుప్పకూలింది. శిక్షణ కార్యకలాపాల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి, అప్రమత్తమైన పైలట్ సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. అయితే, ప్రమాదానికి గల కారణాలపై విచారణకు ఆదేశించినట్లు వాయుసేన తెలిపింది. అయితే, వైమానిక దళంలోకి తేజస్ చేరిన తర్వాత జరిగిన మొదటి ప్రమాదం ఇదే. పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధ విమానాల్లో ఒకటైన 'తేజస్' 2016లో వాయుసేనలోకి చేరింది. 2001లో తొలి టెస్ట్ ఫ్లైట్ మొదలు తేజస్ కూలిపోవడం ఇదే మొదటిసారి. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో 'భారత్ శక్తి' పేరిట సైనిక విన్యాసాలు జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. యుద్ధ విమానం కూలిపోయిన తర్వాత మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది ఆర్పే ప్రయత్నం చేశారు. జైసల్మేర్‌లోని లక్ష్మి చంద్ సన్‌వాల్ కాలనీలోని బాలుర హాస్టల్ గ్రౌండ్‌లో తేజస్ కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఖాళీ ప్రదేశంలో కూలడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి గల కారణం ఏంటి అనేది మాత్రం తెలియరాలేదు.ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ 'నేను కూలిపోయిన తేజస్ యుద్ధ విమానం పక్కనే ఉన్నాను ఫైటర్ జెట్ పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు పారాచ్యూట్ తెరుచుకుంది వేగంగా భూమిని ఢీకొట్టిన తర్వాత భారీ శబ్దం వచ్చింది' అని తెలిపాడు. 'ఫ్లయింగ్ డాగర్స్'గా పిలిచే నెం. 45 వైమానిక దళంలో మొట్టమొదటి తేజస్ ఐఏఎఫ్ స్క్వాడ్రన్. 2020లో రెండో ఐఏఎఫ్ యూనిట్‌గా నంబర్ 18 స్క్వాడ్రన్ అవతరించింది. ప్రస్తుతం వాయుసేన 40 తేజస్ ఎంకే-1 యుద్ధ విమానాలను ఆపరేట్ చేస్తోంది. అలాగే, రూ.46 వేల కోట్ల ఖరీదైన మరో 83 తేజస్ ఎంకే-1ఏ యుద్ధ విమానాల తయారీకి ఒప్పందం చేసుకుంది. గతేడాది నవంబరులో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) అదనంగా రో 97 తేజస్ జెట్ల కొనుగోలుకు సూచాయగా ఆమోదం తెలిపింది. భారత నౌకాదళం సైతం రెండు సీట్ల యుద్ధ విమానాలను వినియోగిస్తోంది.

## జగన్ మీద పోటీ చేసి ఓడిపోవడం నాకు ఇష్టం

మాట్లాడారు. కీలక వ్యాఖ్యలు చేశారు. భీమవరం తన సొంత నియోజకవర్గమని చెప్పారు. వదలబోనని, గుండెల్లో పెట్టుకుంటానని అన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉన్నప్పటికీ- భీమవరంలో జనసేన అభ్యర్థే పోటీ చేస్తాడని తేల్చి చెప్పారు. భారీ మెజారిటీతో ఇక్కడ గెలుస్తామనే ధీమాను పవన్ కల్యాణ్ వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో భీమవరంలో ఓడిపోవడంపై స్పందించారు పవన్ కల్యాణ్. అలాంటి ఓటమి తనకు ఇష్టం లేదని పేర్కొన్నారు. ఓడిపోతానని తెలిసి ఉంటే నేరుగా వైఎస్ జగన్‌పై పోటీకి దిగి ఉండేవాడినని అన్నారు. భీమవరంలో గ్రంధి శ్రీనివాస్‌పై కంటే పులివెందులలో జగన్‌పై పోటీ చేసి ఓడిపోవడం తనకు ఇష్టమని వ్యాఖ్యానించారు. భీమవరంలో ఓడిపోయిన ఓ ఎమ్మెల్యే అభ్యర్థి అసాధ్యం అనుకున్న తెలుగుదేశం- భారతీయ జనతా పార్టీ పొత్తును కుదిర్చారని పవన్ కల్యాణ్ తన గురించి తాను చెప్పుకొన్నారు. ఈ అలయెన్స్- రాష్ట్ర, దేశ రాజకీయాలను మార్చివేస్తుందని, ఓ కొత్త శకానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.వైఎస్ జగన్ మరోసారి గెలిస్తే రాష్ట్రానికి మాత్రమే కాదు దేశానికి హాని జరుగుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఆ పార్టీని ఓడించక తప్పదని, ఆ ఉద్దేశంతోనే టీడీపీతో చేతులు కలపాల్సి వచ్చిందని వివరించారు. పొత్తులో భాగంగా తాను తీసుకున్న సీట్లు ఎక్కువా తక్కువా అనే విషయాన్ని మర్చిపోవాలని జనసైనికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. మే 15వ తేదీ నాటికి వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుందని పవన్ కల్యాణ్ జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల్లో టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి ప్రభంజనానికి వైఎస్ఆర్సీపీ కొట్టుకుపోతుందని పేర్కొన్నారు. ఓటమి గెలుపు అనేది తనకు తెలియదని, ముందడుగు వేయడం మాత్రమే తెలుసునని అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన స్ట్రాటజీని తాను చూసుకుంటానని చెప్పారు.

## మరోసారి తీర్మానం

నియామకాల అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయ వేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణ నియామకాన్ని కొట్టేసే అధికారం గవర్నర్‌కు లేదని హైకోర్టు అభిప్రాయపడింది. కేబినెట్‌కు తిప్పి పంపాలి తప్ప తిరస్కరించకూడదని సూచించింది. మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని రేవంత్ రెడ్డి సర్కారుకు హైకోర్టు సూచించింది.

దీంతో మరోసారి ఎమ్మెల్సీల పేర్లను కేబినెట్‌లో ప్రతిపాదించిన ప్రభుత్వం గవర్నర్ తమిళిసైకి పంపించనుంది. ఈ క్రమంలోనే కేబినెట్‌లో కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల పేర్లను తీర్మానించారు. కాగా హైకోర్డు ఇచ్చిన తీర్పు మేరకు తమ నియామకాలను పరిశీలించాలంటూ దాసోజు శ్రవణ్, సత్యనారాయణ రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్ తమిళిసైని కలిశారు. గవర్నర్‌తో ఈ విషయమై చర్చించారు. మరి దీనిపై గవర్నర్ ఎలా స్పందించారు అది సాధ్యమేనా అన్నది మాత్రం తెలియరాలేదు.

## సీఎం మాట్లాడాల్సిన భాషేనా అది.?

విమర్శించారు. అంతకుముందు ఎంపీగా ఉన్న వినోద్ కుమార్ ఎన్నో పనులు చేశారని అన్నారు. బండి సంజయ్ కు వినోద్ కుమార్ కు ఎంత తేడా ఉందో గమనించాలని కేసీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి తాను మానవ బాంబు అవుతానని మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. తాము కూడా ఇలాంటి మాటలు మాట్లాడగలమని అన్నారు. ఉద్యమ సమయంలో సన్నాసులు, దద్దమ్మలు లాంటి ఘాటు వ్యాఖ్యలు తాను కూడా మాట్లాడానని పదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు తాను ఎప్పుడూ ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడలేదని గుర్తు చేశారు. "కొన్ని సందర్భాల్లో అత్యాశకో, దురాశకో పోయి ప్రజలు మోసపోతరు. మొన్న కూడా మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఇప్పుడు 100 రోజుల్లోనే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో చూస్తున్నరు. ఆరు చందమామలు, ఏడు సూర్యులు పెడతం అని మాట్లాడిన్రు. ఇవాళ నోటికి మొక్కాలే. 400 హామీలిచ్చిన్రు. ఇప్పుడు రైతు బంధు అడిగితే చెప్పుతో కొడతం అని ఓ మంత్రి అంటడు. బిడ్డా రైతుల చెప్పులు చానా బందోబస్తు ఉంటయ్. ఆరు గ్యారంటీల గురించి అడితే.. పండబెట్టి తొక్కుతా, పేగులు మెడలో ఏసుకుంటా పెండ మొకానికి రాసుకుంటా చీరుతా సంపుతా, మానవ బాంబునైతా అని మాట్లాడుతున్నడు. తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇది గౌరవమా? ఇది ముఖ్యమంత్రి మాట్లాడే భాషనా?" అని కేసీఆర్ మాట్లాడారు." నీకు ఏ పరిస్థితి దొరికిందో ముందుకు ఒక మార్గం వేసుకొని సక్రమంగా పని చేయాలి. మొన్నటిదాకా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంది. ఇప్పుడు ప్రజలు మీకు అధికారం ఇచ్చిన్రు మాకు అభ్యంతరం లేదు. మాకంత ఈర్ష కూడ లేదు. నువ్వు మాకన్నా కుడిచేయి పని చెయ్ కావాలంటే మాకంటే మంచిగా పని చెయ్. మంచి పేరు తెచ్చుకో, మాతోని పోటీ పడేటట్లు చూసుకో. అంతేకానీ, చీరతము, పండబెట్టి తొక్కుతము రైతు బంధు అడిగితే చెప్పుతోని కొడతము లాంటి మాటలు వద్దు" అంటూ కేసీఆర్ అన్నారు.

## మత్స్యకారుల ఖాతాల్లో రూ.161.86 కోట్లు జమ

వ్యవహరించింది. ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి నెలకు రూ.11,500 చొప్పున ప్రతి ఆరు నెలలకు ఒకసారి అకౌంట్లో జమ చేశాం. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 16,408, కాకినాడ జిల్లాలో మరో 7,050 ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు మంచిచేస్తున్నాం" అని అన్నారు. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేసినట్లు జగన్ చెప్పారు. 1.07 లక్షల కుటుంబాలకు ఈ ఐదేళ్లలో వైఎస్ఆర్ మత్స్యకార భరోసాగా రూ.538 కోట్లు అందించినట్లు చెప్పారు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లకాలంలో మత్స్యకార సోదరులకు కేవలం రూ.104 కోట్లు మాత్రమే ఇచ్చిందని అన్నారు. గతంలో డీజిలుపై లీటరుమీద రూ.6లు సబ్సిడీ ఇస్తే.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9లకు పెంచినట్లు జగన్ చెప్పారు. డీజిల్ సబ్సిడీని వర్తింపజేసే బోట్లను కూడా పెంచినట్లు చెప్పారు. దాదాపు 20 వేల బోట్లకు రూ.130 కోట్లుకు పైగా డీజిల్ సబ్సిడీ ఇచ్చినట్లు జగన్ వివరించారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు ప్రమాదవశాత్తూ చనిపోతే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. ఈ రకంగా దాదాపుగా 175 కుటుంబాలకు రూ.17 కోట్లు అందించామన్నారు. దాదాపు రూ.20వేలకోట్లతో సముద్రతీర ప్రాంతంలో మౌలిక సదుపాయాల మీద పెట్టుబడి పెడుతున్నామన్న సీఎం జగన్ వీటివల్ల మత్స్యకార కుటుంబాలు గణనీయంగా బాగుపడతాయని అన్నారు.

## హైదరాబాద్ రోడ్లపైకి 22 ఎలక్ట్రిక్ బస్సులు

శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి.

### అద్దె ప్రతిపాదికన 5వందల ఏసీ బస్సులు

అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు ఆగస్టు నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా 565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్‌లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలు ఉచిత ప్రయాణించవచ్చు.

### ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందన్న ఎండీ సజ్జనార్

ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనయాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులకి ధన్యవాదాలు చెప్పారు సజ్జనార్. ప్రభుత్వం ఇప్పటికే చాలా కొత్త బస్సులు విడుదల చేసిందన్న ఆర్టీసీ ఎండీ, ఇప్పుడు మరో 22 కాలుష్యరహిత బస్సులు ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ప్రారంభించిన ఎలక్ట్రికల్ నాన్ ఏసీ బస్సులు మహాలక్ష్మి పథకానికి అనుసందానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుండటంతో ఆర్టీసీ బస్సులు అన్ని కిక్కిరిసిపోతున్నాయి.

## ఆ మూడు పార్టీలు ఒక్కటే

అజెండాతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పనిచేస్తాయని అమిత్ షా విమర్శించారు. ఈ మూడు పార్టీలు కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తాయని, తమ వారసుల సంక్షేమం గురించి మాత్రమే ఆలోచిస్తాయని విమర్శించారు. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల అభివృద్ధి జరిగిందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఏడాదికి రూ.6 వేల చొప్పున వేస్తూ, అండగా ఉంటోంది. వచ్చే ఐదేళ్లలో దేశమంతటా, ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తుంది. ఇప్పటికే 14 కోట్ల ఇళ్లకు మంచినీటి నల్లా కనెక్షన్లు ఇచ్చాం. పదేళ్ల యూపీఏ పాలనలో తెలంగాణకు రూ.1.17లక్షల కోట్లు మాత్రమే వస్తే మోడీ పాలనలో మాత్రం ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు వచ్చాయి. బీజేపీ ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదని అమిత్ షా వ్యాఖ్యానించారు.ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భ అనంతరం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని అమిత్ షా దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత పాల్గొన్నారు. ఆ తర్వాత రాష్ట్ర బీజేపీ ముఖ్య నాయకులతో అమిత్ షా భేటీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12కుపైగా సీట్లే లక్ష్యంగా నేతలంతా కలిసి పనిచేయాలన్నారు. నేతల మధ్య విభేదాలను పక్కనపెట్టి పార్టీ గెలుపుకోసం పనిచేయాలని స్పష్టం చేసినట్లు సమాచారం.

## ప్రత్యక్ష ఎన్నికలకు దూరమవుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్లు



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఒక్కొక్కరిగా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమవుతున్నారు. ఇప్పటికే పార్టీ అధినేత మల్లికార్జునఖర్గే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయొద్దని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన దారిలోనే మాజీ ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్లు దిగ్విజయ్ సింగ్, అశోక్ గెహ్లాట్, హరీశ్ రావత్, కమల్‌నాథ్, రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా పయనిస్తున్నారు. సోమవారం జరిగిన పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (అఇఅ) రెండో మీటింగ్‌లో 62 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులపై చర్చజరిగినట్లు తెలుస్తున్నది. ఇందులో గుజరాత్‌లో 14 సీట్లు, రాజస్థాన్ 13, మధ్యప్రదేశ్ 16, అస్సాం 14, ఉత్తరాఖండ్‌లో 5 స్థానాల చొప్పున ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలను పరిగణనలోకి తీసుకోనట్లు సమాచారం.రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ స్థానంలో తన కుమారుడు వైభవ్ గెహ్లాట్‌ను జాలోర్ స్థానం నుంచి పోటీకీ సీఈసీ ఓకే చెప్పినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా గెహ్లాట్ సొంత సీటైన జోధ్‌పూర్‌పై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇక మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు, ఛింద్వారా ఎంపీ నకుల్ నాథ్ తిరిగి అదే స్థానం నుంచి పోటీచేయనున్నారు. కాగా, అనారోగ్య కారణాలతో ఉత్తరాఖండ్ సీఎం హరీశ్ రావత్ లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉంటానని ఇప్పటికే ప్రకటించారు. తనకు బదులుగా కుమారుడు వీరెందర్ రావత్‌కు హరిద్వార్ టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి విముఖంగా ఉన్నారు. రాష్ట్రంలోని నాలుగు స్థానాల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అదేవిధంగా తాను ఇన్‌చార్జిగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో విస్తృతంగా పర్యటించడానికి అవకాశం ఉంటుందని ఆయన ఇప్పటికే ప్రకటించారు.

## కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేస్తాం

చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులు అమ్ముకునేలా స్టాళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. గ్యాస్ ధర పెంచి కేసీఆర్, మోదీ ఆడబిడ్డల సొమ్ము దోచుకున్నారని అన్నారు. కేసీఆర్ ఏడు లక్షల కోట్ల అప్పు తన నెత్తిన పెట్టి పోయిండని రేవంత్ ఆరోపించారు. తానిప్పుడు సంసారాన్ని చక్కదిద్దుకుంటూ ఒక్కొక్క చిక్కుముడి విప్పుకుంటూ ముందుకెళ్తున్నానని అన్నారు. తెలంగాన సీఎంగా మహబూబ్ నగర్ జిల్లా బిడ్డ అయితే కొంత మందికి కడుపు మండుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వాన్ని మహిళలే గెలిపించారని అలా గెలిపించిన తమ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కేసీఆర్, మోదీ కలిసి కుట్రలు చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలు కొనని మోదీకి మనం ఎందుకు ఓటు వేయాలని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును ఆయన ఎన్నోసార్లు అవమానించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సోనియాగాంధీ పార్లమెంట్ తలుపులు మూసివేసి తెలంగాణ ఇచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరాలని తలుపులు మూసి బిల్లు పాస్ చేయించారని అన్నారు. గతేడాది సెప్టెంబరు 17న సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని, ఇప్పటికే 23 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. మహిళలను కట్టెల పొయ్యి కష్టాలను గట్టెక్కించేందుకు గతంలో దీపం పథకం ద్వారా సోనియా గాంధీ రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గత ముఖ్యమంత్రి కేసీఆర్ కలిసి దానిని రూ.1200కు పెంచి మళ్లీ కట్టెల పొయ్యికి మళ్లే పరిస్థితి కల్పించారని ఆయన దుయ్యబట్టారు. సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, కేసీఆర్ రాజీవ్ ఆరోగ్యశ్రీని గాలికి వదిలిస్తే తాము అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరించి దాని పరిమితిని రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పదేళ్లు ప్రజలను మోసం చేశారని, తాము రాష్ట్రంలో పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు.

### రూ.లక్ష కోట్ల రుణాల అనుసంధానం

మహిళా శక్తి మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరులతో కలిసి ఆవిష్కరించారు. వచ్చే అయిదేళ్లలో మహిళలకు బ్యాంకులు, స్త్రీ నిధి ద్వారా ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలను అనుసంధానించడం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు పునరుద్ధరించడం, సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, సంఘాలకు శిక్షణ, సంఘాల సభ్యులకు రుణ బీమా, సంఘాల్లోని మహిళలకు రూ.పది లక్షల జీవిత బీమా, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సంఘాలతో నిర్వహణ వంటి అంశాలు విజన్ డాక్యుమెంట్‌లో ఉన్నాయి.

## కాళహస్తిలో గిరి ప్రదర్శణ

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవం అనంతరం స్వామి అమ్మవార్లు తమ కళ్యాణానికి విచ్చేసిన ముక్కోటి భక్తజన కోటికి మునులకు ఋషులకు వీడ్కోలు పలుకుతూ గిరిప్రదక్షిణ చేశారు. ఉదయం అలంకార మండపంలో పార్వతీపరమేశ్వరులు ప్రత్యేక అలంకరణలో గిరిప్రదక్షిణ కి బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ నాలుగు మాడవీధుల్లో భక్తజన కోటికి దర్శనమిస్తూ గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఏడాదిలో రెండుసార్లు స్వామి అమ్మవార్లు గిరి ప్రదక్షిణ చేయడం ఆనవాయితీగా వస్తుంది మొదటిది సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తారు.సుమారు 14 కిలోమీటర్లు కొండలు విస్తరించడంతో కొండ చుట్టూ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఇంద్రకరణ్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

**- కాంగ్రెస్ శ్రేణుల నిరసనలు**

**నిర్మల్** నిర్మల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో నిరసన సెగలు ముదురుతున్నాయి. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న పుకార్లతో కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నాయి. లక్ష్మణాచంద మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరసన దీక్షకు దిగారు. మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని డిమాండ్ చేసారు.

## బాసర స్టేషన్‌లో రైల్వే ప్రాజెక్టులు ప్రారంభం

**నిర్మల్ జిల్లా** బాసర రైల్వే స్టేషన్ లో వికసిత్ భారత్ కార్యక్రమం లో భాగంగా 85 వేల కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టు లను, వన్ స్టేషన్ - వన్ ప్రోడక్ట్ స్థాల్ లతో పాటు వందే భారత్ రైల్ల ను వర్చువల్ పద్ధతి ద్వారా ఢిల్లీ నుండి ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. బాసర రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొన్న మండల ఎంపిపి సునీత విశ్వనాత్ పటేల్, ఇంచార్జి ఎంపిడిఓ అశోక్, ఎంపిటిసి -2 ఉమారాని రమేష్, రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్, బిజేపైయం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నాల సాయినాథ్ పటేల్, రైల్వే సిబ్బంది, ప్రయాణికులు పాల్గోన్నారు.

## బావాబామ్మర్దులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు

**హైదరాబాద్** మూడు నెలల కిందట బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. అధికార యావతో బావా బామ్మర్దులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఆరోపించారు. ఇద్దరు కూడబెల్కొని మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువచ్చిందని అనడం లో అర్థం లేదు. మేము అధికారంలోకి వచ్చింది చలికాలంలో ...కరువు వచ్చిందని ఎలా అంటారు.

చలికాలంలో వర్షాలుండవని భావ భామర్దులకు తెలియదా . కొంచమైనా బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బి ఆర్ ఎస్ తెలంగాణ కు అంటగట్టిన కరువు . మీరు అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ నుంచి అనవసరంగా 10 టి ఎం సి నీటిని వదిలేశారు. ప్రాజెక్ట్ ల నిర్మాణంలో మీ నిర్వాకం కారణంగా అన్నారం నుంచి 2 టి ఎం సి నీటిని ఎం డి ఎస్ ఏ సూచనతో కిందకి వదిలేశామని అన్నారు. అవసరమైతే కర్ణాటక రాష్ట్రంతో సంప్రదింపులు చేసి నీటిని తెచ్చుకోడానికి , సీఎం సిద్ధంగా ఉన్నారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అధికారం తమదేనన్న భావనతో ఉన్నారు . ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అనవసర విమర్శలు చెయ్యవద్దని అయన సూచించారు.

## మామను చేతి కర్రతో చితకబాదిన కోడలు

**- కోడలిని అరెస్టు చేసిన పోలీసులు**

**బెంగళూరు :** ఓ కోడలు క్రూర మృగంలా ప్రవర్తించింది. వృద్ధుడైన తన మామను చేతి కర్రతో చితకబాదింది. ఈ ఘటనలో కోడలిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన కర్ణాటకలోని మంగళూరులో మార్చి 9వ తేదీన చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది.వివరాల్లోకి వెళ్తే.. మంగళూరుకు చెందిన పద్మనాభ సువర్ణ(87) అనే వృద్ధుడు కుల్‌శేఖర్ ఏరియాలో నివాసం ఉంటున్నాడు. అయితే పద్మనాభ కోడలు ఉమా శంకరి మార్చి 9వ తేదీన అతనిపై దాడి చేసింది. చేతి కర్రతో విచక్షణారహితంగా చితకబాదింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వృద్ధుడి కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తీవ్ర గాయాలపాలైన వృద్ధుడు ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఉమా శంకరిని పోలీసులు అరెస్టు చేశారు. అట్టవార్‌లోని ఎలక్ట్రిసిటీ ప్రొవైడర్ కంపెనీలో ఉమా ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఉమాపై కఠిన చర్యలు తీసుకోవాలని పద్మనాభ కూతురు డిమాండ్ చేసింది.

# దేవి చిత్రానికి 25 ఏళ్లు




కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవి'. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ సినిమా విడుదలై 25 ఏళ్లు పూర్తయింది. నటి ప్రేమ ప్రధానపాత్రలో నటించిన ఈ మూవీ గురించి ఆమె కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. షూటింగ్ సమయంలో జరిగిన సంఘటనను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు తక్కువగా వస్తున్న రోజుల్లో తీసిన చిత్రం 'దేవి'. మంచి విజయాన్ని సాధించింది. ఆ స్థాయిలో విజయం సాధించడానికి ప్రధాన కారణం కోడి రామకృష్ణ గారే. సన్నివేశం బాగా వచ్చే వరకూ 50టేక్‌లు అయినా తీస్తారు. రాత్రిపగలూ పని చేశాం. డైలాగులు బాగా ప్రాక్టీస్ చేయించేవారు. దేవత ఎలా మాట్లాడుతుందో అలాగే మాట్లాడమని చెప్పేవారు. ఆ గెటప్ వేశాక హావభావాలు వాటంతట అవే వచ్చేస్తాయి. 'ఇలాంటి పాముల సినిమాలు ఎవరు చూస్తార'ని అనుకున్నాం. చిత్రీకరణ మొత్తం అయ్యాక చూసి నేనే ఆశ్చర్యపోయాను. షూటింగ్ సమయంలో ఒక వ్యక్తిని నిజంగానే పాము కాటేసింది. అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. ఆ బాధతో మేం రెండు రోజులు షూటింగ్ ఆపేశాం. ÷–లకైమాక్స్ తీసేటప్పుడు కూడా మంచులో చాలా ఇబ్బందులు పడ్డాం' అని చెప్పారు. తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'ఎయిర్‌హోస్టెస్ కావాలనేది నా కల. అయితే, మా అమ్మకు నన్ను ఓ నటిగా చూడాలని ఉండేది. ఆ విషయంలో మా ఇద్దరికీ గొడవ అవుతుండేది. ఆమె కలను ఎందుకు నెరవేర్చకూడదనిపించి మొదటిసారి 'సవ్యసాచి' అనే కన్నడ సినిమాలో నటించా. నటిగా తొలి ప్రయత్నంలోనే పరాజయం అందుకున్నా. అయినా 'ఓం'లో అవకాశం వచ్చింది. ఆ సినిమా సూపర్‌హిట్. నాకు వరుస అవకాశాలు వచ్చాయి. 'ధర్మచక్రం'తో తెలుగులోకి ప్రవేశించా. 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'క్షణ క్షణం' లాంటి సినిమాలు చేయలేకపోయాననే బాధ ఉంది. కెమెరా ముందు కనిపించడం కోసం ఏదో ఒక పాత్రను పోషించడం నాకు ఇష్టం లేదు. వైవిధ్యమైన పాత్రల్లో నటించాలని ఉందని ప్రేమ వెల్లడించారు.

# మళయాల సినిమాలో అనుష్క



కథానాయిక అనుష్క శెట్టి, జయసూర్య జంటగా నటిస్తున్న మలయాళ చిత్రం 'కథనార్–ది వైల్డ్ సోర్సెరర్' రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. మలయాళంలో స్వీటీ మొదటి చిత్రం. ఆమె షూటింగ్‌లో పాల్గొన్న ఫొటోలను దర్శకుడు ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. 'అనుష్క శెట్టి కథనార్‌లో భాగం అయ్యారు. ఆమెతో కలిసి వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని నోట్ పెట్టారు. అనుష్క న్యూలుక్ చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 'లేడీ సూపర్‌స్టార్ అనుష్కను థియేటర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. స్వీటీకి అభిమానులందరి నుంచి శుభాకాంక్షలు' అని కామెంట్స్ పెడుతున్నారు.'కథనార్' 14 భాషల్లో విడుదలకానుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. తెలుగులో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్నారని సమాచారం. బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఇందులో సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలో ఈ సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.



# ఆనంద్ సినిమా పవన్ కోసం రాసిందట



ఫలానా హీరోను దృష్టిలో పెట్టుకుని దర్శక, రచయితలు కథను రెడీ చేసుకోగా పలు కారణాల వల్ల అందులో వేరే హీరో నటించడం చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడూ జరుగుతుంటుంది. ఇలా వచ్చిన కొన్ని సినిమాలు ఊహించని విజయం అందుకున్నాయి, మరికొన్ని పరాజయం పొందాయి. ఈ జాబితాలో నిలిచిన ఓ హిట్ చిత్రం గురించి ఆసక్తికర విషయం తెలుసుకుందాం. ఆ మూవీ మరేదో కాదు 'ఆనంద్: మంచి కాఫీలాంటి సినిమా' చదువు పూర్తి కాగానే అమెరికా వెళ్లిన శేఖర్ కమ్ముల సినిమాపై ఆసక్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి, ఫిల్మ్ మేకింగ్ కోర్సులో చేరిన సంగతి తెలిసిందే. తన అనుభవాన్ని రంగరించి రాసుకున్న తొలి స్క్రిప్టు 'డాలర్ డ్రీమ్స్'. తెలుగు, ఇంగ్లిష్‌లో రూపొందిన ఆ సినిమా కమర్షియల్‌గా హిట్ కాలేదుగానీ 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్'గా శేఖర్‌కు జాతీయ అవార్డు అందించింది. వసూళ్లపరంగాను విజయం సొంతం చేసుకోవాలనే కసితో తదుపరి ప్రయత్నంగా 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని)ను దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశానని, కానీ ఆయన్ను సంప్రదించలేదని శేఖర్ ఓ సందర్భంలో తెలిపారు. ఎందుకు మీట్ అవలేదనే విషయాన్ని ప్రస్తావించలేదు. అలా పవన్‌ను ఊహించుకుని రాసుకున్న ఆ స్టోరీలో.. అప్పటికి మూడు సినిమాల అనుభవం ఉన్న రాజా 'ఆనంద్'గా నటించి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. హీరోయిన్‌గా ముందుగా అసిన్, సదాను అనుకున్నా చివరకు ఆ అవకాశం కమలినీ ముఖర్జీకి దక్కింది. చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' రిలీజ్ డేట్‌నే 'ఆనంద్' టీమ్ కూడా ఫిక్స్ చేసుకోవడం అప్పట్లో హాట్ టాపిక్. 2004 అక్టోబరు 15న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ రెండు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. మరోవైపు, పవన్‌పై ఉన్న అభిమానంతో ఆయనతో సినిమా చేసేందుకు శేఖర్ ఆసక్తి చూపిస్తున్నారని, 'లీడర్ 2'ను పవన్ హీరోగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నారంటూ గతంలో జోరుగా ప్రచారం సాగింది.

# డిమాండ్‌లో ఉన్న నటి మృణాల్ ఠాకూర్



ప్రస్తుతం మృణాళ్‌ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్‌ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు.పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొ÷–టటె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

## సందీప్ కిషన్‌తో త్రినాధరావు సినిమా

విభిన్నమైన కథనాలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటీవల 'ఊరుపేరు భైరవకోన' చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. సందీప్ తన 30వ సినిమాను ప్రకటించారు. 'ఎస్‌కె30' వర్కింగ్ టైటిల్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు నక్కిన ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తారని టాక్ వినిపిస్తుంది. మరోవైపు సందీప్ కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన తమిళ మూవీ 'కెప్టెన్ మిల్లర్'లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 'రాయన్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల్లోనూ ధనుష్ కథానాయకుడు. తండ్రి, కుమారుడు మధ్య జరిగే ఒక కథని వినోదాత్మకంగా రాసుకున్నారు. ముందుగా ఆ కథని శ్రీవిష్ణు, రావు రమేష్ చెయ్యాల్సి వుంది అని తెలిసింది. అయితే 'సామజవరగమన' సినిమా విడుదలవడం, అందులో శ్రీవిష్ణు, నరేష్ ఇద్దరూ కూడా తండ్రీ కొడుకులుగా చెయ్యడం ఆ సినిమా విజయవంతం అవ్వటం తెలిసిన విషయమే. అందుకని శ్రీవిష్ణు మళ్ళీ తండ్రీకొడుకుల కథ, ఇది కూడా వినోదాత్మకంగా ఉండటంతో వెంటనే అలాంటిదే ఎందుకు చెయ్యడం అని అతను ప్రసన్నకుమార్ కథని చెయ్యలేదు అని తెలిసింది. ప్రసన్నకుమార్ మరో శ్రీవిష్ణు చెయ్యను అనగానే, అతని స్థానంలో ఇంకొక నటుడు కోసం చూస్తూ ఈకథని తనకి సన్నితులైన వారికి చెప్పారు. ఆ వ్యక్తి ఈ కథని చిరంజీవి కుమార్తె సుష్మిత కి వినిపించారు, ఆమె వెంటనే కథ బాగుంది అని తన తండ్రి చిరంజీవితో ఈ సినిమా చెయ్యాలని భావించింది. ప్రసన్న కుమార్‌ని పిలిపించి చిరంజీవికి కథ చెప్పించింది అని, చిరంజీవికి బాగా నచ్చిందని ఒక వార్త అప్పట్లో హల్ చల్ చేసింది. అప్పుడే ఈ సినిమాకి కళ్యాణ్ కృష్ణ దర్శకుడు అనుకున్నారన్న వార్త కూడా వైరల్ అయింది. ఆ కథకి సిద్ధు జొన్నలగడ్డ చిరంజీవి కుమారుడుగా ఇందులో నటించనున్నాడు అన్న వార్త కూడా అప్పట్లో వైరల్ అయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఏమైందేమో ఏమో సిద్ధు తనకి వేరే సినిమాలతో చాలా బిజీగా ఉండటంతో ఈ చిరంజీవి సినిమా చెయ్యడానికి అవలేదు. చిరంజీవి కూడా ముందుగా ఫాంటసీ సినిమా అయిన 'విశ్వంభర' చేద్దాం అని దర్శకుడు మల్లిడి వసిష్ఠతో చేస్తున్నారు. దానికితోడు సిద్ధు ప్లేస్ లో వేరే నటుల పేర్లు వినిపించినా, ఎందుకో చిరంజీవి ఈ ప్రాజెక్ట్ మీద అంతగా దృష్టి పెట్టలేదు.

# అలంకార ప్రాయంగా ఉప్పల్ స్కై వే

- పాదచారులు స్కైవే ను పక్కన పెట్టేశారు, రోడ్డు దాటడం మొదలుపెట్టారు
- స్కై వే ను పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా ప్రణాళిక ఏది.?
- బీఆర్ఎస్ చేసిన పనికిమాలిన అభివృద్ధి పనులలో ఇది ఒకటా.?
- కమిషన్ కోసమే స్కైవేనా.? ఆలోచన లేని అధికారుల తీరు
- ఉప్పల్ క్రాస్ రోడ్ లో అడ్డగోలుగా రోడ్డు దాటుతున్న పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు
- కోట్లు ఖర్చుపెట్టి స్కైవే వేస్తే రోడ్డు దాటేలా వదిలేశారు ఎందుకు
- పాదాచారులు దాటకుండా పకడ్బందీ డివైడర్ల ఏర్పాటు ఏది
- అవగాహన లేని పాలకులు, అధికారులతో ప్రజాధనం వృధానేనా.?





**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అడ్డగోలుగా రోడ్లు దాడుతున్నారని ప్రమాదాల గురవుతున్నారని నగరంలో స్కై వేలు నిర్మించి పాదచారుల కు ఉపయోగంగా ఉంటుందని స్కై వేల నిర్మాణం చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రజాప్రతినిధులకు, అధికారులకు సరైన అవగాహన, ప్రణాళికలు లేక కోట్లు ఖర్చుపెట్టి నిర్మించినా కూడా వృధాగానే మారుతున్నాయి. ఉప్పల్ క్రాస్ రోడ్ లో స్కైవే నిర్మించిన పాదాచారులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది అడ్డగోలుగా రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్న ట్రాఫిక్ పోలీసులు రోడ్డు దాటుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వాళ్లకు స్కై వేని ఉపయోగించుకోవాలని తెలియజేయకపోవడం విడ్డూరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా పాదాచార్యులు రోడ్డు దాటకుండా డివైడర్ల మరమ్మత్తులు చేయించి పెద్దగా భారీ గేట్లను పెట్టకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయలు పెట్టి స్కైవే నిర్మించిన ఉపయోగం లేకుండా పోయిందని ఇటు మున్సిపల్ అధికారులకు అటు పాలకులకు కనీస అవగాహన లేకపోవడం ఏమిటో వాళ్ల విజ్ఞతకే తెలియాలి. ఇష్టానుసారంగా రోడ్లు దాటడంతో ఉప్పల్ క్రాస్ రోడ్ లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతూ పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారని రోడ్డు దాటే వారి కి ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తే స్కై వే ను ఉపయోగించుకుంటారని ఉన్నత అధికారులకు కూడా ఆలోచన రాలేదా.? ఈ స్కై వే కేవలం అలంకారప్రాయమేనా కొంతమంది ప్రయోజనం కోసం ఇన్ని కోట్లు ఖర్చుపెట్టిన అధికారుల పాలకుల ఆలోచనలకు ఒక్కసారి దండం పెట్టాల్సిందే. ప్రభుత్వ ఖజానా నుండి ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని స్కై వేల నిర్మాణం అండర్ గ్రౌండ్ నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన ప్రజలు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ప్రజలకు అవగాహన లేకుండా ఈ స్కై వేల నిర్మాణం చేపడితే ఇదే పరిస్థితి ఉంటుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డును దాటకుండా స్కై వే నిర్మాణాలు ఉన్న దగ్గర స్కై వేలను ఉపయోగించుకునే విధంగా డివైడర్లను పాదాచారులు దాటకుండా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, పాదాచారులకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించాలని ప్రమాదాలకు గురవుతే బాధ్యులు ఎవరని ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు కొట్టడంలో, వాహనాల తనిఖీలలో ఉన్నంత శ్రద్ధ లో కొంత సమయం ఫుట్ పాత్ కబ్జా ల తొలగింపు పై, ఇలా స్కై వే లను ప్రజలు ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పిస్తే బాగుంటుందని వాహనాదారులు కోరుతున్నారు. ఇప్పటికైన పోలీస్ బాస్ లు దీనిపై దృష్టి సారించి పాదాచారులకు అవగాహన కల్పిస్తారని కోరుకుందాం.

# లంచాలు ఇచ్చుకో అక్రమ నిర్మాణాలు చేసుకో

- సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో లంచాలదే జోరా
- అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చేది లేదు, కూల్చివేతలు చేసేది లేదు
- చైన్ మెన్ ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాల జోరు
- ఆఫీసుకె పరిమితమైన సెక్షన్ ఆఫీసర్, ఎసిపి, అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎట్లా
- తూతూ మంత్రాల కూల్చేవేతల వెనుక మామూల్లే కారణమా.?
- కూల్చి వేసాం అంటారు, మీడియాకు సమాచారం, ఫోటోలు ఇవ్వరు అంతర్యమేమిటో.?
- ప్రభుత్వం మారిన అధికారుల అవినీతి దాహం తీరలేదు, అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు





**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. అధికారులు చర్యలు తీసుకుంటున్నాం నోటీసులు ఇస్తున్నాం ఇవన్నీ హరికథలు బుర్రకథలు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని కండ్ల ముందు 5 అంతస్తుల అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు నెలలు గడిచిపోతున్న నోటీసులు ఇస్తున్నాం చర్యలు తీసుకుంటాం అని చెప్పడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిచ్చే సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్లను అక్రమ నిర్మాణాల డివిజన్లుగా మార్చేశారు స్థానిక ప్రజా ప్రతినిధుల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇటు ప్రజాప్రతినిధులకు అటు అధికారులకు లంచాలు ఇస్తే చాలు అటు కన్నెత్తి కూడా చూడరన్న విమర్శలు ఉన్నాయి. సీతాఫల మండి డివిజన్ పరిధిలో ఆర్య సమాజ్ పక్కన 5 అంతస్తుల అక్రమ నిర్మాణం అదేవిధంగా మేడి బావిలో పక్కింటి నెంబర్ 12-10-587/69/4 ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా రోడ్డు మీదికి వచ్చి మరి 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రెండు అక్రమ నిర్మాణాలకు నోటీసులు పూర్తిగా జారీ చేసి కూడా కూల్చివేతలు చేయకపోవడం వెనక టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి బయటపడుతుంది. ఒకపక్క జీతాలు మరోపక్క లంచాలు హ్యాపీగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు అందిన కాడికి దండుకోవడం సదా మామూలుగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం మారిన అధికారుల అవినీతి దాహం ఏ మాత్రం తగ్గలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

### అంతా చైన్ మెన్ లే చేస్తున్నారా.?

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న చైన్ మెన్ లు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చైన్ మెన్ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేస్తే తప్ప చర్యలు తీసుకునే దుస్థితి లేకుండా పోయింది. అది కూడా మొక్కుబడిగా తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి కూల్చివేసిన సంగతి కూడా మీడియాకు చెప్పకపోవడం వెనక అంతర్యం ఏమిటో వాళ్లకే తెలియాలి.

పూర్తిస్థాయిలో కూల్చివేయాల్సిన అక్రమ నిర్మాణాన్ని ఏదో చిన్న గోడ తొలగించి అక్రమ నిర్మాణదారులతో సెటిల్మెంట్ చేసుకొని లంచాలు తీసుకొని చిన్నగా గోడను తొలగించి వెళ్లడం కూల్చివేసామని చెప్పుకోవడం టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి నిదర్శనంగా మారింది దీనిని ఉద్యోగ ద్రోహం గా ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైన చైన్ మెన్ అవినీతి అక్రమాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

### జోనల్ కమిషనర్ స్పందించే నా.?

సికింద్రాబాద్ జోన్ జోనల్ కార్యాలయ పరిధిలో ఉన్న సర్కిల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఏ మాత్రం స్పందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి లంచాల లో మునిగిపోయి తేలుతున్నారని అందుకోసమే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండి కొడుతున్నారని ఇప్పటికైన జోనల్ కమిషనర్ రవి కిరణ్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి వీళ్ళ అవినీతికి అడ్డుకట్ట వేయాలని లేనిపక్షంలో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు అరెస్ట్

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిగ్ ట్విస్ట్
- మాజీ డీఎస్పీ ప్రణీత్రావు అరెస్ట్
- పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఆయనపై నాన్‌బెయిలబుల్ కేసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ)లో విధుల దుర్వినియోగం, అనధికారిక ఫోన్ ట్యాపింగ్, కంప్యూటర్ హార్డ్‌డిస్కుల ధ్వంసం కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌కుమార్ అరెస్టయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట పోలీసులు మంగళవారం రాత్రి అతణ్ని రాజన్న-సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అదుపులోకి తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్‌ఐబీలో డీఎస్పీగా పనిచేసిన ప్రణీత్‌రావు అప్పట్లో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేశారనే అభియోగాలను ఎదుర్కొంటున్నారు.గత ఏడాది డిసెంబరు 4న (అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాతి రోజు) ప్రణీత్‌రావు కంప్యూటర్లు, హార్డ్‌డిస్క్ లను కాల్చివేశారంటూ ఎస్‌ఐబీ అదనపు ఎస్పీ డి.రమేశ్ ఆదివారం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ మేరకు పంజాగుట్ట పోలీసులు ప్రణీత్‌రావుపై ఐపీసీ, పీడీపీపీ, ఐటీ చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రణీత్‌రావు సస్పెన్షన్‌కు ముందు రాజన్న-సిరిసిల్ల జిల్లా డీసీఆర్బీలో డీఎస్పీగా పనిచేశారు. సస్పెన్షన్ ఉత్తర్వుల్లోనే డీజీపీ రవిగుప్తా అతణ్ని సిరిసిల్ల జిల్లా హెడ్‌క్వార్టర్స్ దాటి వెళ్లకూడదని ఆదేశించారు. తొలుత ప్రణీత్‌రావు అజ్ఞాతంలోకి వెళ్లారనే వార్తలు వచ్చాయి. పంజాగుట్ట పోలీసుల బృందం సోమవారమే సిరిసిల్లకు చేరుకున్నా అతని జాడ దొరకలేదని సమాచారం. అయితే సిరిసిల్లలోని శ్రీనగర్‌కాలనీలో అతను అద్దెకు ఉంటున్న ఇంట్లో అరెస్టు చేసినట్లు పంజాగుట్ట పోలీసులు మంగళవారం రాత్రి ప్రకటించారు. అతణ్ని హైదరాబాద్‌కు తరలించారు. పంజాగుట్ట ఠాణాలో ప్రణీత్‌రావును ప్రాథమికంగా విచారిస్తున్నట్లు తెలిసింది. పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో ఈ విచారణ జరుగుతున్నట్లు సమాచారం. విపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్‌కు ఆదేశాలు ఇచ్చిందెవరు? ఎస్‌ఐబీలో ఎవరి ప్రోద్బలం ఉంది? ఎవరి మెప్పు కోసం ఫోన్లను ట్యాప్ చేశారు? ఆ సమాచారాన్ని ఎవరికి అందజేశారు? ధ్వంసం చేసిన కంప్యూటర్లు, హార్డ్ డిస్క్ లలో ఏముంది? అనే కోణాల్లో విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రహరీ గోడకు నిధులు మంజూరు

- ఎంపీ ధర్మపురి అరవింద్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల సితాయిపేట్ గ్రామంలో ముదిరాజ్ కుల సంఘానికి మూడు లక్షల విలువైన ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయించిన నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ధర్పల్లి మండల్ సీతయ్యపేట గ్రామంలో గల ముదిరాజ్ కుల సంఘానికి ప్రహరీ గోడ కొరకు మూడు లక్షల నిధులు ఎంపీ ధర్మపురి అరవింద్ ఇవ్వడం జరిగింది ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిధుల మంజూరు కోసం కృషిచేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి సంగం తరపున ధన్యవాదాలు తెలిపారు. అడగ గానే లేవనకుండా మూడు లక్షలు ప్రహరీ గోడకు మంజూరు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంలో సీతయ్యపేట ముదిరాజ్ కుల సంఘ పెద్ద మనుషులు, బిజెపి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

- ఢిల్లీలో అధికారులతో కీలక సమావేశం
- దేశవ్యాప్తంగా ఎన్నికల అబ్జర్వర్లకు సూచనలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. త్వరలోనే ఎలక్షన్ నోటిఫికేషన్ రిలీజ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో పని చేసే అబ్జర్వర్లకు సూచనలు చేశారు. పోలింగ్ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో 2,100 మంది ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణలో పరిశీలకులది క్రియాశీలక పాత్ర. అందుకే ఎన్నికల సంఘం నిబంధనలను పాటించే విధంగా స్పష్టమైన ఆదేశాలను కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చింది. పరిశీలకుల వాహనాలకు జీపీఎస్ సిస్టమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోనున్నారు.ఎన్నికలపై ఫిర్యాదు కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ, మెయిల్ నంబర్స్ కు తగిన ప్రచారం కల్పించాలని రాజీవ్ కుమార్ దిశానిర్దేశం చేశారు. ఎన్నికల పరిశీలకులందరూ ఫోన్, మెయిల్ కు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికలు జరిగేటప్పుడు పోలింగ్ స్టేషన్లు పరిశీలించాలని ఆదేశించారు.వారం రోజుల్లోపు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించారని తెలుస్తోంది. ఇలా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులను సన్నద్ధం చేస్తున్నారు. వారికి కీలక సూచనలు చేశారు. లోక్ సభ ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో లోక్ సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. లోక్ సభ ఎన్నికల పలు విడతల్లో జరగనున్నాయి. ఎన్నికలు నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటించిన రోజు నుంచి ఎన్నికల నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తికావడానికి దాదాపు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.

## జ్వరంతో బాధపడుతున్న కెటిఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. డాక్టర్ పర్యవేక్షణలో గత రెండు రోజులుగా ఇంటి వద్దే చికిత్స తీసుకుంటున్నారు.ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లో జరుగుతున్న బీఆర్ఎస్ కదన భేరి సభకు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సమరశంఖం పూరిస్తున్నది. ఉద్యమకాలం నుంచి కలిసొచ్చిన కరీంనగర్ గడ్డ మీద నుంచే పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు మరోసారి జంగ్‌సైరన్ మోగించనున్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో దాదాపు లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను ఖరారు చేసిన నేపథ్యంలో తమకు కలిసొచ్చిన గడ్డ నుంచే మొదటి సభను నిర్వహించాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది. పార్లమెంట్ ఎన్నికల ముంగిట్లో నిర్వహిస్తున్న కదనభేరిని బీఆర్ఎస్ పార్టీ తన రాజకీయ ప్రస్థానంలో కీలకమైనదిగా భావిస్తున్నది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీచేసే జనాకర్షక నాయకులు లేని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తున్న నేపథ్యంలో ఈ సభ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నది. కరీంనగర్ గడ్డ మరోసారి తెలంగాణ రాజకీయాలకు దిశానిర్దేశర చేస్తుందని గులాబీ శ్రేణులు నిశ్చితాభిప్రాయంతో ఉన్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588